


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | 15 పేజీలు


## బీజేపీదే కరీంనగర్
# మేయర్ పీఠం

- కరీంనగర్ మేయర్ ఎన్నికల ఉత్కంఠకు తెర
- బీజేపీ ఖాతాలో ఏకైక మేయర్ పీఠం
- కరీంనగర్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
- కాంగ్రెస్ సవాల్‌ను తిప్పికొట్టిన బీజేపీ
- మేయర్‌గా సామాన్య కార్యకర్తకు పట్టం
- డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎన్నిక
- బీఆర్ఎస్ తటస్థం... సభలో ఆసక్తికర రాజకీయ సమీకరణాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో






# కొలువుదీరిన కొత్త మున్సిపల్ పాలక వర్గాలు

(వివరాలు లోపలి పేజీల్లో)

## విధేయతకే పట్టం కట్టిన
# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- రామగుండం నగర మేయర్ గా మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్‌గా పాతపల్లి ఎల్లయ్య ఎన్నిక
- బీఆర్ఎస్ కార్పొరేటర్లు 11 మంది గైర్హాజరు





**సూర్య-గోదావరిఖని:** రామగుండం రాజకీయాల్లో విధేయతకు మరోసారి పట్టం కట్టారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. మున్సిపల్ కార్పొరేషన్‌లో నాయకత్వ ఎంపికలో తనకు అండగా నిలిచిన వారికే ప్రాధాన్యత ఇస్తూ మేయర్‌గా మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్‌గా పాతపల్లి ఎల్లయ్య ఎన్నికకు సహకరించిన తీరును రాజకీయ వర్గాలు ప్రశంసిస్తున్నాయి. ఈ మేరకు సోమవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని60డివిజన్‌లకు సంబంధించిన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరిగింది. మొత్తం 60మంది కార్పొరేటర్లకు గాను 49 మంది (మిగతా లో)




### సిరిసిల్ల మున్సిపాలిటి



జిందం కళా చక్రపాణి
ఛైర్ పర్సన్



దార్ల సందీప్
వైస్ ఛైర్మన్

### పెద్దపల్లి మున్సిపాలిటి



నుగ్గిల్ల మల్లయ్య
ఛైర్మన్



ముస్కన్ నాజ్
వైస్ ఛైర్ పర్సన్

### మంథని మున్సిపాలిటి



వొడ్నాల శ్రీనివాస్
ఛైర్మన్



ముస్కుల సహేందర్ రెడ్డి
వైస్ ఛైర్మన్

### కోరుట్ల మున్సిపాలిటి



తిరుమల వసంత
ఛైర్ పర్సన్



మహమ్మద్ ఫజల్ అహద్
వైస్ ఛైర్మన్

### రాయికల్ మున్సిపాలిటి



కట్కం రవీందర్
ఛైర్మన్



తురాగా సౌజన్య
వైస్ ఛైర్ పర్సన్

### మెట్‌పల్లి మున్సిపాలిటి



మైలారపు లింబాద్రి
ఛైర్మన్



ఓంకారి నవీన్
వైస్ ఛైర్మన్

### జగిత్యాల మున్సిపాలిటి



సమిండ్ల వాణి
ఛైర్ పర్సన్



జీనత్ పర్విన్
వైస్ ఛైర్ పర్సన్

### వేములవాడ మున్సిపాలిటి



వుల్కం రాజు
ఛైర్మన్



నరాల శేఖర్
వైస్ ఛైర్మన్

### చొప్పదండి మున్సిపాలిటి



వడ్లూరి సరిత
ఛైర్ పర్సన్



పెరుమాండ్ల మానస
వైస్ ఛైర్ పర్సన్

### ధర్మపురి మున్సిపాలిటి



వేముల నాగలక్ష్మి
ఛైర్ పర్సన్



ఇందారపు రామన్న
వైస్ ఛైర్మన్

### హుజురాబాద్ మున్సిపాలిటి



రొంటాల సుహాసిని
ఛైర్ పర్సన్



గుడూరి అంజలి
వైస్ ఛైర్ పర్సన్

### జమ్మికుంట మున్సిపాలిటి



ములుగు దిలీప్
ఛైర్మన్



ముంతాజ్ అహ్మద్
వైస్ ఛైర్మన్

# బీజేపీదే కరీంనగర్ మేయర్ పీఠం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలపై గత కొద్దిరోజులుగా కొనసాగిన రాజకీయ ఉత్కంఠకు సోమవారం తెరపడింది. మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందన్న చర్చలు, ఊహాగానాలు, రాజకీయ సమీకరణాల మధ్య చివరకు బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ విజయం సాధించడం నగర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎన్నికయ్యారు. ఎన్నికల ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ తదితర పార్టీల మధ్య వ్యూహాత్మక చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం సాగింది. ముఖ్యంగా ప్రతిపక్షాలు కలసి మేయర్ పీఠాన్ని చేజిక్కించుకుంటాయన్న అంచనాలు వినిపించాయి. అయితే పోలింగ్ రోజున రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోవడంతో బీజేపీ ఆధిపత్యం స్పష్టమైంది. మేయర్ ఎన్నికలో కొలగాని శ్రీనివాస్‌కు 34 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ కార్పొరేటర్లు అనూహ్యంగా ఆకుల నర్మద పేరును ప్రతిపాదించగా, మజ్లిస్, ఏఐఎఫ్‌బి సభ్యులు మద్దతు ఇచ్చారు. అయినప్పటికీ ఆమెకు 22 ఓట్లకే పరిమితమయ్యాయి. బీఆర్ఎస్ కార్పొరేటర్లు సభలో హాజరైనా తటస్థ వైఖరి అవలంబించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. డిప్యూటీ మేయర్ ఎన్నికలోనూ ఇదే సమీకరణం కనిపించింది.




బీజేపీ అభ్యర్థి సునీల్ రావు విజయం సాధించగా, కాంగ్రెస్--మజ్లిస్ అభ్యర్థి హీనా అఫ్రీన్‌కు 22 ఓట్లు వచ్చాయి.

**- రాజకీయ ప్రాధాన్యం**

ఈ ఫలితం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీకి దక్కిన ఏకైక మేయర్ పీఠం కరీంనగర్ కావడం పార్టీకి మానసిక బలం ఇచ్చింది. స్థానిక స్థాయిలో బీజేపీ కేడర్ సమీకరణం, వ్యూహాత్మక ఓటింగ్, ప్రతిపక్షాల విభిన్న వైఖరి ఈ ఫలితానికి దోహదపడ్డాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీఆర్ఎస్ తటస్థ వైఖరి కూడా కీలక అంశంగా మారింది. ప్రతిపక్ష ఐక్యతపై వచ్చిన ప్రచారం ఆచరణలో ఫలించకపోవడం, బీజేపీ అంతర్గత ఐక్యతతో ముందుకు సాగడం ఎన్నిక ఫలితాన్ని ప్రభావితం చేసిందని పరిశీలకుల అభిప్రాయం.

**- నగర రాజకీయాలపై ప్రభావం**

కరీంనగర్ కార్పొరేషన్‌లో ఈ విజయం బీజేపీకి పరిపాలనా అవకాశాన్ని మాత్రమే కాకుండా, భవిష్యత్ స్థానిక రాజకీయాలకు దిశానిర్దేశం చేసే పరిణామంగా మారింది. మేయర్ ఎన్నికతో స్థానిక రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరిగాయని, రానున్న రోజుల్లో పార్టీల వ్యూహాల్లో మార్పులు కనిపించే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తంగా, ఉత్కంఠభరితంగా సాగిన మేయర్ ఎన్నిక బీజేపీ విజయంతో ముగియగా, కరీంనగర్ నగర రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లైంది.

# ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేస్తాం

## - ప్రణవ్ బాబు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూసిన ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించారని, వారి ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి లను వారు అభినందించి సన్మానించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహంనకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... హుజురాబాద్ చరిత్ర లో కాంగ్రెస్ ఇప్పటి వరకు అధికారంలోకి రాలేదని,




మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ద్వారా చరిత్ర తిరగరాసారని అన్నారు. భవిష్యత్ లో ఏ ఎన్నికైన హుజురాబాద్ మున్సిపల్ తీర్పే అంతటా వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు దగ్గరై ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిందని, ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని వారు అన్నారు. గెలిచిన కౌన్సిలర్లు ప్రజల సేవలో ఉంటారని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేస్తామని, సంక్షేమం, అభివృద్ధి మా ప్రధాన ధ్యేయమని, అప్పుడు ఎన్నికల్లో చెప్పినట్టు నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తామని తెలి పారు. సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటైనా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపో యారని, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగానే జెండా ఎగరవేసినట్టు, వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లా డడం మానుకోవాలని, చేతనైతే అభివృద్ధి చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా...

## - చైర్ పర్సన్ సుహాసిని

**సూర్య, హుజురాబాద్**

ప్రజా ఆశీస్సులతో ఎన్నుకోబడిన తాను హుజురాబాద్ మున్సిపాలిటీ లో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను ప్రాధాన్యత క్రమంగా తయారు చేసి సమస్యల సాధనకు ముందు ఉంటానని హుజురాబాద్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. సోమవారం హుజురాబాద్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా పదవీ ప్రమాణ స్వీకారం ఆమె చేశారు. అనంతరం సూర్యతో ఆమె మాట్లాడుతూ... వార్డు ప్రజల ఆశీస్సులతో తాను కౌన్సిలర్ గా విజయం సాధించానని, కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు ఆశీస్సులతో చైర్ పర్సన్ గా ఎంపికయానని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం తాను అందరి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్తానన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో నెలకొని ఉన్న త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఇంతే కాకుండా పెండింగ్ లో ఉన్న



పలు సమస్యలను అధికారులు, ఇతర కౌన్సిలర్ల సలహాలు, సూచనలు మేరకు ప్రాధాన్యత క్రమంగా వాటిని పరిష్కరిస్తానని అన్నారు. ఇంచార్జీ ప్రణవ్ బాబు సహాయంతో ప్రభుత్వం నుండి నిధులు మంజూరయ్యేలా చేయించి, వాటి ద్వారా వార్డు తో పాటు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ సమస్యలపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన పొందిన అనంతరం వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. చైర్ పర్సన్ గా తాను ప్రజలందరికి అందుబాటులో ఉండి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తానని అన్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం వైస్ చైర్ పర్సన్, ఇతర కౌన్సిలర్ల సలహాలు, సూచనలు తీసుకుంటానని ఆమె అన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు.




# విధేయతకే పట్టం కట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

(మొదటి పేజి తరువాయి)

కార్పొరేటర్లు హాజరు కావడంతో ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన జిల్లా పరిషత్ సిఈఓ నరేందర్ వారితో కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన అడ్డాల గట్టయ్య, కజంపురం జయప్రద మాత్రమే హాజరు కాగా మిగతా 11 మంది గైర్హాజరయ్యారు. తెలుగు అక్షరమాల ప్రకారం మొదటగా 10 వ డివిజన్ కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య కార్పొరేటర్ గా ప్రమాణం చేయగా, చివరగా 17 వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ను నిర్వహించారు. మేయర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, 46 వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేరును 9 డివిజన్ కార్పొరేటర్ తాళ్ళపెల్లి యుగంధర్ ప్రతిపాదించగా, 38 వ డివిజన్ కార్పొరేటర్ నెలికంటి రాము బలపరిచారు. మరో ప్రతిపాదన రాకపోవడంతో మేయర్ పదవికి మహంకాళి స్వామి ఎన్నికైనట్టుగా ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. తదుపరి డిప్యూటీ మేయర్ ఎన్నిక కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, 57 వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య పేరును 30 వ డివిజన్ కార్పొరేటర్ అంజలు ప్రతిపాదించగా, 31 వ డివిజన్ కార్పొరేటర్ షాహెదా బలపరిచారు. మరో ప్రతిపాదన రాకపోవడంతో డిప్యూటీ మేయర్ గా పాతపల్లి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు, నగర పాలక సంస్థ ఎక్స్ అఫిషియో సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ, ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థినికి బంగారు పతకం

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏఐఎంఎల్ బ్రాంచ్ విద్యార్థిని కైలాస మోనాను జేఎన్టీయూ ఉత్తమ అవుట్ గోయింగ్ విద్యార్థిగా బంగారు పతకం అందించిందని కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్‌లో జరిగిన ప్రతిష్టాత్మక స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, మోనా విద్యా ప్రతిభ, అంకితభావానికి గుర్తింపుగా బంగారు పతకాన్ని అందజేశారు. మోనాకు బంగారు పతకం రావడం పట్ల కిట్స్ కాలేజ్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు, కార్యదర్శి వి. సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు లు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ హాకీ పోటీలకు హుజురాబాద్ క్రీడాకారులు

**సూర్య, హుజురాబాద్**





ఢిల్లీలో ఈనెల 17 నుంచి 28వ తేది వరకు నిర్వహించనున్న అఖిల భారత సివిల్ సర్వీసుల హాకీ పోటీలకు హుజురాబాద్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. ముల్కనూర్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్న సాదుల శ్యాం సుందర్ జట్టులో చోటు దక్కించుకోగా, సహకార శాఖలో సీనియర్ పరిశీలకుడిగా ములుగు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మాటూరి రాజేష్ కూడా ఎంపికయ్యారు. మాటూరి రాజేష్ గతంలో బెంగళూరు, కురుక్షేత్ర, చండీగఢ్, రాయపూర్, రాంచి, భోపాల్, భువనేశ్వర్ నగరాల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో జట్టుకు నాయకత్వం వహించి విశేష ప్రతిభ కనబరిచారు. కాకినాడలో జరిగిన పోటీల్లోనూ రాణించి గుర్తింపు పొందారు. ఇద్దరి ఎంపిక పై హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల


మంగళవారం 17 ఫిబ్రవరి 2026




# సిరిసిల్ల మున్సిపల్ పీఠంపై మళ్లీ జిందం

**- చైర్‌పర్సన్‌గా కళా చక్రపాణి ఏకగ్రీవం - వైస్ చైర్మన్‌గా యువ నేత దార్ల సందీప్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**





సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జిందం కళా చక్రపాణి మరోసారి పగ్గాలు చేపట్టారు. సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీవో వెంకటేశ్వర్లు అధికారికంగా ప్రకటించారు. కళా చక్రపాణి వరుసగా రెండోసారి చైర్మన్ పదవిని దక్కించుకోవడం విశేషం. ఆమెతో పాటు వైస్ చైర్మన్‌గా యువ నాయకుడు దార్ల సందీప్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్‌గా జిందం కళా చక్రపాణి పేరును 25వ వార్డు కౌన్సిలర్ బింగి రాంబాబు ప్రతిపాదించగా, 9వ వార్డు కౌన్సిలర్ దొంతవేని కళ్యాణి బలపరిచారు. 27 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు, 10వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బొలగం వైష్ణవి కూడా ఆమెకు మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. వైస్ చైర్మన్ గా దార్ల సందీప్ పేరును 21వ వార్డు కౌన్సిలర్ ఎలుక ఎంకన్న ప్రతిపాదించగా, 29వ వార్డు కౌన్సిలర్ గెంట్యాల శ్యామల బలపరిచారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించడంతో వైస్ చైర్మన్‌గా సందీప్ ఎన్నిక ఖరారైంది. అనంతరం సిరిసిల్ల పట్టణంలో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌లతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

**- అభివృద్ధికి పునరంకితం-జిందం కళా చక్రపాణి**

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కళా చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరుసగా రెండోసారి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన 27 మంది కౌన్సిలర్లకు, పార్టీ శ్రేణులకు, ముఖ్యంగా 3వ వార్డు ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

**- ప్రజల మనిషిగా సేవ చేస్తా- వైస్ చైర్మన్ దార్ల సందీప్**

మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దార్ల సందీప్ మాట్లాడుతూ, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. యువకుడైన తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన పార్టీ అధినేత కేసీఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రుణపడి ఉంటానన్నారు. తన గెలుపుకు సహకరించిన 34వ వార్డు ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.







# ప్రజల ఆశీర్వాదంతో వేములవాడ మున్సిపల్ పీఠం కైవసం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ ప్రమాణస్వీకారం**

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన పాలక వర్గం బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి రాజన్న ఆలయంలో భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ నూతన పాలకవర్గానికి శుభా కాంక్షలు తెలిపారు. గతంలో ఒక్క కౌన్సిలర్ మాత్రమే ఉన్న పరిస్థితి నుంచి నేడు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ప్రజల ఆశీర్వాదంతో సాధ్యమైందని పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో గత ప్రభుత్వం చేయని పనులను గత రెండు సంవత్సరాల్లో పూర్తి చేసిన విషయాలను ప్రజలకు వివరించి ఓటు కోరామని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు తమపై నమ్మకం ఉంచారని అన్నారు. వేములవాడ గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రస్తుతం పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని





స్పష్టం చేశారు. తమ పనులకు ప్రజలు "పాస్ మార్కులు" ఇచ్చినట్లుగా ఈ విజయం భావిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని నూతన పాలకవర్గం హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామని, జిల్లా ఇంచార్జి మంత్రుల సహకారంతో వేములవాడను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలబడతామని నూతన పాలకవర్గం స్పష్టం చేసింది.

# పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడ శివార్చన స్టేజీ, ఇతర ప్రాంతాల్లో పరిశీలన**

**సూర్య, వేములవాడ**



మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణంతోపాటు జాతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడలోని శివార్చన స్టేజీ, ఇతర పరిసర ప్రాంతాల్లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా.. ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. చెత్త తరలించే ట్రాక్టర్, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటిని సరఫరా చేయాలని సూచించారు.

**- కమాండ్ కంట్రోల్ రూంలో పరిశీలన**

భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. శ్రీ భీమేశ్వరస్వామి, బద్ది పోచమ్మ, ప్రసాదం కౌంటర్లు ఇతర ప్రదేశాల్లో భక్తుల రద్దీని పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, తహసీల్దార్ జయంత్ కుమార్, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బుగ్గ రాజన్న మహా జాతర

**- స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి మహా జాతర సోమవారం వైభవంగా జరిగింది. మహా జాతర కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ పరమ శివుడి ఆశీస్సులు అందరికి అంది, పాడి పంటలతో, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పల్లికొండ రెడ్డి మాట్లాడుతూ ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారని వారికోసం దాతల సహకారంతో మహా అన్నదానం, నీటి వసతి లాంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల కోసం వాహన సదుపాయం కల్పించా మన్నారు. మండలంలోని మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి మహా జాతర, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ గండి నారాయణ, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి–మహేష్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ తోపాటు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# హరిత సేనలో భాగంగా మొక్కలు నాటారు

**సూర్య బోయినపల్లి**

సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన బుర్ర సోము శోభా, ఏనుగుల లక్ష్మణ్ వాణి. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలో తమ పెళ్లిరోజు పురస్కరించుకొని మున్నూరు కాపు సంఘం ఆవరణలో వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ ప్రేమికుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ఎంతో ప్రతిష్ఠమంగా చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు బహుమతిగా అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్, వార్డ్ సభ్యులు బుర్ర రాజు, ఐలాపురం వెంకటరమణ, చిందం తిరుపతి, చేపూరి మహి పాల్, బొడ్డు రమేష్, కట్ట లింగయ్య, ముదం కమలాకర్, బుర్ర కనకయ్య, కమల్ గౌడ్ పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల
మంగళవారం 17 ఫిబ్రవరి 2026



# పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే

### - జగిత్యాల మున్సిపల్ పీఠం ఆయన వర్గీయులకే కట్టబెట్టిన అధిష్టానం
### - చైర్ పర్సన్‌గా సమిండ్ల వాణి శ్రీనివాస్ ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తన వర్గీయులకే మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఇవ్వాలని పట్టుపట్టిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తన పంతం నెగ్గించుకున్నారు. తాను ప్రతిపాధించిన సమిండ్ల వాణి శ్రీనివాస్‌ను చైర్ పర్సన్‌గా ప్రతిపాదిస్తూ విప్ జారీ చేశారు. సోమ వారం ఉదయం నుండి హై డ్రామా కొన సాగి చివరికి ఉత్కంఠకు తెర దించుతూ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లను కౌన్సిలర్లు ఎన్నుకున్నారు.

**- చైర్ పర్సన్ ఎన్నిక కొనసాగింది ఇలా...**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో భాగంగా డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోలుగూరి దామోదర్ రావు, 16వ వార్డు కౌన్సిలర్ దూమాల రాజ్ కుమార్‌తో కలిసి అధిష్ఠానం ఇచ్చిన బి ఫోరం, 23 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు కు విప్ జారీ చేశారు.ప్రత్యేక బస్సులో ఎక్స్ అఫిషియో సభ్యుడు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కౌన్సిలర్లతో కలిసి సమావేశానికి హాజరు అయ్యారు. హాజరైన 50 మంది కౌన్సిలర్ల తో ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల ప్రత్యేక అధికారి మదన్ మోహన్, ప్రమాణ స్వీకారంలో ఒకరు ఇంగ్లీష్ లో, ముగ్గురు ఉర్దూలో, మరో ముగ్గురు చదువు రాకపోవడంతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్ పర్సన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ నుండి 43వ వార్డ్ కౌన్సిలర్ సమీండ్ల వాణి ని 18వ వార్డు కౌన్సిలర్ కూతురు శేఖర్ ప్రతిపాదించగా 27వ వార్డు కౌన్సిలర్ జంబర్తి గంగ లక్ష్మి బలపరిచారు.బీజేపీ నుండి 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణను 45 వార్డు కౌన్సిలర్ గట్టెపెల్లి మానస ప్రతిపాదించగా 5వ వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ బలపరిచారు. అయితే వాణికి మద్దతుగా 39 మంది ఓటు వేయగా చైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థికి బీజేపీకి చెందిన అరుణతో పాటు 5గురు మాత్రమే ఓటు వేశారు. ఎంఐఎంకు చెందిన ఇద్దరు, బీజేపీ రెబల్స్ ముగ్గరు, ఇండిపెండెన్స్ 14 మంది కాంగ్రెస్‌కు ఓటు వేయగా బిఆర్ఎస్‌కు చెందిన నలుగురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎవరికి ఓటు వేయలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు ఓటు వేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైస్ చైర్మన్ పదవీ కోసం కాంగ్రెస్ పార్టీ నుండి 35 వ వార్డు కౌన్సిలర్ జీనత్ పర్వీన్ ను 20 వార్డు కౌన్సిలర్ కూతురు రాజేష్ ప్రతిపాదించగా 17 వ వార్డు కౌన్సిలర్ ఖాజా కమాలొద్దిన్ బలపరిచారు. పోటీలో ఎవరు లేకపోవడంతో వైస్ చైర్ పర్సన్‌గా పర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# మున్సిపల్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో

### - చైర్మన్‌గా తిరుమల వసంత - వైస్ చైర్మన్‌గా మహ్మద్ ఉల్ అహాద్ ఎన్నిక
### - 33 వార్డుల్లో 18 సీట్లు సాధించి స్పష్టమైన మెజార్టీ

**సూర్య కోరుట్ల**

జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 33 వార్డులకుగాను కాంగ్రెస్ పార్టీ 18 సీట్లు గెలుచుకొని స్పష్టమైన మెజార్టీ సాధించింది. బీఆర్ఎస్ 9 సీట్లు, బీజేపీ 6 సీట్లు గెలుచుకోగా, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. మెజార్టీ స్థానాలను సాధించిన కాంగ్రెస్ పార్టీకి స్వతంత్ర కౌన్సిలర్ మద్దతు ప్రకటించడంతో చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ ఆధిక్యం మరింత బలపడింది. తద్వారా కాంగ్రెస్ పార్టీ తరఫున తిరుమల వసంతను చైర్మన్‌గా, మహ్మద్ ఉల్ అహాద్‌ను వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియ అనంతరం మున్సిపల్ కార్యాలయంలో గెలుపొందిన కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌లు అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, పారదర్శక పరిపాలన అందిస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని కొత్తగా ఎన్నికైన చైర్మన్ తిరుమల వసంత తెలిపారు.వైస్ చైర్మన్ మహ్మద్





ఉల్ అహాద్ మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతామని, మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కోరుట్ల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలతో పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# జిల్లా బిజెపి అధ్యక్షుడి ఇంటిపై బీజేపీ కార్యకర్తల దాడి...

### - ఫర్నిచర్ ధ్వంసం... - విప్ సమయానికి జారీ చేయలేరని ఆరోపణ...

**సూర్య మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఇంటిపై బీజేపీ కార్యకర్తలు సోమవారం దాడి చేశారు. మున్సిపల్ పాలక వర్గం కొలువుదీరిన అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని యాదగిరి బాబు ఇంటికి చేరుకున్న బీజేపీ కార్యకర్తలు యాదగిరి బాబు పై దాడి చేసి ఇంటిలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. బల్దియా లో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్ ను సకాలంలో అధికారులకు అందజేయకపోవడంతో బీజేపీ కౌన్సిలర్ కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిందని దీనితో బీజేపీకి చైర్మన్ పదవి కైవసం చేసుకునే అవకాశం లేకుండా పోయిందని యాదగిరి బాబు డబ్బులకు అమ్ము డు పోయారని ఆరోపించారు. పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



## రాయికల్ మున్సిపల్ పీఠంపై
# ఎగిరిన గులాబీ జెండా

### - ఫలించిన ఎమ్మెల్సీ రమణ వ్యూహం, వసంత సురేష్ ప్రచారం

**సూర్య రాయికల్**



రాయికల్ మున్సిపల్ పీఠంను రెండోసారి బిఆర్ఎస్ పార్టీ అనూహ్యంగా చేజిక్కించుకుంది.కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ వ్యూహం, జగిత్యాల జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రచారం ఫలించింది.బిఆర్ఎస్ పార్టీ గెలిచినవి మూడు స్థానాలు అయినప్పటికీ, అధికార పార్టీ కాంగ్రెస్ ముగ్గురు అభ్యర్థులు,ఒక స్వతంత్ర అభ్యర్థి జీవన్ రెడ్డి వర్గంతో జతకట్టి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని అనూహ్యంగా చేజిక్కించుకుంది.కాగా రాయికల్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న బిఆర్ఎస్ అభ్యర్థి, చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్‌లు ఎలిగేట్ లతికా అనిల్ కుమార్, పాలక వర్గ సభ్యులను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియ జేసారు. అనంతరం విజయోత్సవరాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్,మండల కో ఆర్డినేటర్ తురగా శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్‌కు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారా...?

### - సంజయ్ ఉన్నంత కాలం నాకు వేధింపులు తప్పవు
### - కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నా
### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్లకు పైగా ఉండి కార్యకర్తలు, నాయకులు, జగిత్యాల నియోజకవర్గం కోసం ఎమ్మెల్యేగా ఓడినా, గెలిచినా పనిచేస్తున్నానని బీఆర్ఎస్ నుండి గెలిచినా ఎమ్మెల్యే సంజయ్ వల్ల నాకు వేధింపులు తప్పడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.సోమవారం జగిత్యాల ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ ఏంటో గోచరించట్లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. అవమానాలు ఇంకెంత కాలం భరించాలని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నిక ముగింపు కాదు, ఎమ్మెల్యేగా సంజయ్ ఉన్నంత కాలం నాకు వేధింపులు తప్పవని పేర్కొంటూ పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా? అని అధిష్టానాన్ని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ నియోజకవర్గం పట్టా రాసిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఏమో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యే పార్టీ మారలేదని బీఆర్ఎస్ లో ఉన్నాడని అంటున్నాడు,కానీ ఎమ్మెల్యే సంసారం మాత్రం కాంగ్రెస్ పార్టీ తో చేస్తున్నాడు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అధినాయకత్వం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు గౌరవించాలని సూచించారు. జగిత్యాలలో ఇలా ఉంటే పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా వుందో? పార్టీ పరిస్థితి అంటూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ కోరుకంటి రాము

**సూర్య జగిత్యాల**



భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ని జగిత్యాల 7వ వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము మర్యాద పూర్వకంగా కలిశారు. కేసీఆర్ నివాసంలో కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలవగా నూతనంగా మొదటిసారి కౌన్సిలర్‌గా ఎన్నికైన రాముకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు.

# కొలువుదీరిన పెద్దపల్లి కొత్త పాలకవర్గం

## - చైర్మన్‌గా మల్లయ్య, వైస్ చైర్‌పర్సన్‌గా ముస్కాన్ నాజ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికతో పాటు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పదవికి నుగిళ్ల మల్లయ్యను ప్రతిపాదించగా, కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో 21వ వార్డు నుంచి గెలుపొందిన నూగిల్ల మల్లయ్య మున్సిపల్ చైర్మన్‌గా, 36వ వార్డు నుంచి విజయం సాధించిన ముస్కాన్ నాజ్ వైస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రీసైడింగ్ అధికారి, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అధికారికంగా ప్రకటించారు.





అనంతరం అధికారుల సమక్షంలో ఆయన "నుగిళ్ల మల్లయ్య అనే నేను, భారత రాజ్యాంగానికి విధేయుడిగా ఉండి, శాసనం ద్వారా రూపొందించిన చట్టాలను పాటిస్తూ, మున్సిపల్ చైర్మన్‌గా నా విధులను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహిస్తాను" అంటూ ప్రమాణం చేశారు. అదే విధంగా వైస్ చైర్మన్‌తో పాటు వార్డు సభ్యులందరూ తమ పదవులకు సంబంధించి ప్రమాణ స్వీకారం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు స్థానిక రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని మరోసారి స్పష్టం చేశాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ సాధించిన కాంగ్రెస్, పాలకవర్గ ఏర్పాటులో ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకెళ్లింది.

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో

# రామగుండం నగరాన్ని ఇంకా బ్రహ్మండంగా అభివృద్ధి చేస్తాం

## - నగర మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నగరాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని నూతన నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో నగరాన్ని మరింత బ్రహ్మండంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మేయర్ పదవి స్వీకరించిన అనంతరం స్వామి మీడియాతో మాట్లాడుతూ 20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉంటూ మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలిచి పార్టీకి విధేయుడుగా ఉన్నానని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్ తనను కుటుంబ సభ్యుడిగా భావించి ఆశీర్వదించడంతో పాటు, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రాజకీయంగా ఎదిగి మేయర్ పదవి చేపట్టగలిగానని అన్నారు. కష్ట పడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత లభిస్తుందని అనడానికి తానే నిదర్శనమని చెప్పారు. దేశ విదేశాల్లోని నగరాలతో పోటీ పడే విధంగా, మెట్రో నగరాలకు ధీటుగా రామగుండం నగరాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కంకణం కట్టుకున్నారని, ఈ ప్రయత్నంలో తాము భాగస్వాములమవుతామని అన్నారు.



తాను మేయర్‌గా ఎన్నిక కావడానికి సహకరించిన కార్పొరేటర్లకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నగర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ మొదటి బాధ్యత అని అన్నారు. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పా రు. ప్రతి డివిజన్‌లో పెండింగ్ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గద ర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పుకొచ్చారు. రామగుండం అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కట్టుగా పనిచేస్తామని, నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మేయర్ మహంకాళి స్వామి తెలిపా రు. తమ పాలకవర్గం పని తీరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని అన్నారు. డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ ప్రగతి పథంలో ముందుకు దూసుకు వెళుతున్న రామగుండం నగర అభివృద్ధిలో తాము భాగస్వాములు కాబోతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. గత 40 ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో ఉండి చేసిన సేవలను, అనుభవాన్ని ఎమ్మెల్యే రాజ్ తాగూర్ గుర్తించి ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించారని అన్నారు. పార్టీకి కట్టుబడి విధేయతతో పని చేసి ఆయన నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో రామగుండం నగరాన్ని రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు.

# మంథని మున్సిపల్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## - చైర్మన్‌గా ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా ముస్కుల సహేందర్ రెడ్డి ఎన్నిక

**సూర్య మంథని**

మంథని మునిసిపాలిటీకి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో మున్సిపల్ కార్యాలయంలో మంథని ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కౌన్సిలర్లు చైర్మన్‌గా ఒడ్నాల శ్రీనివాసును, వైస్ చైర్మన్‌గా ముష్కుల సహేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వడ్నాల శ్రీనివాస్, సహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకంతో తమను చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్న కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.





## నూతన ఎం.పీ.ఓ ను సన్మానించిన సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రామగిరి ఎం.పీ.ఓ మోతే సమ్మిరెడ్డిని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సన్మానించారు. ఈయన సుల్తానాబాద్ నుండి డిప్యూటేషన్‌పై రామగిరి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, సిబ్బంది గుండ రాదయ్య, కండే సంజీవ్, బూత్కూరీ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు లకు శిక్షణ తరగతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2026 నందు గెలుపొందిన ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు అందరికీ తేదీ 17.02.2026 నుండి తేదీ 21.02.2026 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాదినేని ప్రియాంక తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, ఇతర కార్యక్రమంలో పైశిక్షణ కార్యక్రమంలు నిర్వహించబడును. ఇట్టి శిక్షణా కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయము 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడును.

## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని నూతనముగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు నేటి నుండి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుండి 21 వరకు మొదటి బ్యాచ్, తేది 23 నుండి 27 వరకు రెండవ బ్యాచ్, మార్చి 04 నుండి 08 వరకు మూడవ బ్యాచ్ వార్డ్ సభ్యులకు బ్రాహ్మణపల్లి రైతు వేదిక నందు శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు నిర్వహిస్తామని తెలిపారు. కావున సంబదిత గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

## మల్లికార్జున స్వామి దర్శించుకున్న పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి

**సూర్య ఓదెల**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓదెల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి పోత్కపల్లి గ్రామంలోని శ్రీ భవాని సమేత మహాలింగేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ వారికి ఆశీర్వాదాలు అందజేశారు. డీసీపీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం మనసుకు ఆధ్యాత్మిక శాంతిని, సమాజానికి ఐక్యతను అందించే పవిత్ర సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్సై రమేష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని భక్తులకు భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

## ఎమ్మెల్యే చొరవతో నూతన భవనాల మంజూరు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు ప్రత్యేక చొరవతో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఇప్పలపల్లి గ్రామంలో నూతన భవనాలు మంజూరయ్యాయి. సోమవారం ఆయా భవన నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ, ఆర్‌ఎంపీలు తమకు ఒక కమ్యూనిటీ హాల్ కావాలని గతంలో ఎమ్మెల్యే విజయ రమణరావును కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపలోని సారయ్య గౌడ్ చేతుల మీదుగా బీసీ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామ ప్రజల విన్నపం మేరకు మంజూరైన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి కూడా ఈరోజు భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జిన్నా రామచంద్ర రెడ్డి ఆహ్వానం మేరకు మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయ రమణరావుకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, గ్రామ సర్పంచులు బంగారు రమేష్, జిన్నా రామచంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ గోలి సుధాకర్, ఏఎంసీ అధ్యక్షుడు రాముడి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు సబ్బని రాయమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, ఆర్‌ఎంపీలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా సుహాసిని

## - వైస్ చైర్ పర్సన్‌గా అంజలి - బహిష్కరించిన బిఆర్ఎస్ సభ్యులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 30వ వార్డు కౌన్సిలర్ రొంటాల సుహాసిని ఎంపికయ్యింది. వైస్ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని 8వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన గూడూరి అంజలి ఎంపికయ్యారు. సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎంపిక కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో క్యాంపులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బస్సులో మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చారు. బస్సు దిగి నేరుగా మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లిపోయారు. బిఆర్ఎస్ కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. బిజెపి నుండి విజయం సాధించిన ఐదుగురు కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజర్ అయ్యారు. ప్రమాణ స్వీకారానికి డిఆర్డిఓ వి. శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్ లు హాజరయ్యారు. డిఆర్డిఓ శ్రీధర్ సభ్యులతో మొదట ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్ పర్సన్ ఎన్నిక జరుగుతుందని ప్రకటించగానే, బిఆర్ఎస్ కౌన్సిలర్ గందే శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నికల కౌంటింగ్ రోజున స్ట్రాంగ్ రూమ్ తాళం చేయి పోయిందని చెప్పి మెజిస్ట్రేట్ ముందు వీడియో తీసి స్ట్రాంగ్ రూమ్ తాళం పగలగొట్టాల్సిన అధికారులు వారి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించారని అన్నారు. అధికారులు వ్యవహరించిన తీరు వల్ల ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, దానిని నివృత్తి చేసిన తర్వాతనే చైర్ పర్సన్ ఎన్నిక జరపాలని అభ్యంతరం తెలుపగా అధికారులు దానికి అంగీకరించలేదు. దాంతో బిఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశంను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. చైర్ పర్సన్‌గా సుహాసిని పేరును జున్నుతుల భాస్కర్ ప్రతిపాదించగా, మొగిలి బలపరిచారు. వైస్ చైర్ పర్సన్‌గా అంజలి పేరును తాళ్ళపల్లి రమేష్ ప్రతిపాదించగా, వి. వెంకటేశ్వర్లు బలపరిచారు. వీరి ప్రతిపాదనకు సభ్యులు బలపరచడంతో వారు ఎన్నికైనట్లు డిఆర్డిఓ వి. శ్రీధర్ ప్రకటించారు. అనంతరం వారితో ప్రమాణం చేయించారు. మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపికైన సుహాసినికి, వైస్ చైర్ పర్సన్‌గా ఎంపికైన అంజలి లను మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ మొక్క అందించి స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరగడం కోసం అడిషనల్ ఏసిపి వెంకట రమణ, హుజు రాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకన్న గౌడ్, ఎస్ఐలు యూనస్ అలీ, స్వాతి, పలువురు పోలీసులు, ఉద్యోగులు పాల్గొన్నారు.







# ప్రకటించినట్లుగానే చైర్మన్ పీఠమెక్కిన ములుగు దిలీప్

## - సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాకు తగ్గని చైర్మన్ ఎన్నిక ఎపిసోడ్

## - రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మద్దతు దక్కించుకున్న దిలీప్

**సూర్య, జమ్మికుంట**

మున్సిపల్ చైర్మన్‌గా ఫిబ్రవరి 16వ తేదీన నేను ప్రమాణస్వీకారం చేస్తానని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి ఆత్మవిశ్వాసంతో ప్రచారం చేసుకున్న ములుగు దిలీప్ తాను అనుకున్న విధంగానే సోమవారం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని అధిరోహించాడు అయితే ఆ పీఠం దిలీప్ కు అంత సులువుగా దక్కలేదు అనేక మలుపులతో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాకు తగ్గని విధంగా ట్విస్టులు చోటుచేసుకుని చివరికి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాడు శుక్రవారం ఫలితాలు ప్రకటించిన అనంతరం హంగు ఫలితాలతో ఏ పార్టీకి మెజార్టీ రాని పరిస్థితిలో ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీలో సోమవారం ఎన్నిక వరకు అనేక మలుపులు తిరిగింది ఎన్నికల ముందు వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దిలీప్ టికెట్ల కేటాయింపులో వచ్చిన స్పర్థలతో పార్టీ నుండి విడిపోయి స్వతంత్రంగా బరిలో దిగాడు మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి 12 స్థానాలు రాగా కాంగ్రెస్ పార్టీ పది స్థానాలు గెలుచుకుంది బిజెపి నాలుగు స్థానాలలో విజయం సాధించగా ఏఐఎఫ్బి అభ్యర్థి బిక్షపతి స్వతంత్ర అభ్యర్థులుగా ములుగు దిలీప్ అతని సోదరి ములుగు ప్రణీత ఎం ఏ ఆర్ ఫిరోజ్ లు గెలుపొందారు చైర్మన్ ఎస్సీ రిజర్వేషన్ కావడంతో అదే సామాజిక వర్గానికి దిలీప్ ఎన్నికల ముందు నుండి పావులు కదుపుతూ బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎలాగైనా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించాడు బి ఆర్ఎస్ పార్టీలో ఉన్న దిలీప్ టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం దక్కక పోవడంతో పార్టీ నుండి బయటికి వచ్చాడు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి తనతో పాటు సోదరిని గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీ నుండి మరో అభ్యర్థిని గెలిపించుకున్నాడు ఫలితాల అనంతరం స్వతంత్ర అభ్యర్థి ఫిరోజ్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి బిక్షపతిని సైతం తన వైపుకు తిప్పుకు న్నాడు ఈ నలుగురితో కలిసి చైర్మన్ పీఠం కోసం కాంగ్రెస్ శిబిరం వైపు వెళ్ళాడు కాంగ్రెస్ వైపు నుండే చైర్మన్ అభ్యర్థిగా ఎన్నికవుతున్నట్లుగా ప్రచారం జరిగింది కాగా ఎన్ని ప్రయత్నాలు చేసినా అనుకున్న విధంగా తనకు మెజార్టీ లభించే అవకాశం లేదని భావించి తిరిగి తన స్వంత పార్టీ బిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సహకారంతో చైర్మన్ పీఠం ఎక్కడానికి సిద్ధమయ్యాడు చివరి నిమిషం వరకు ఈ విషయాన్ని ఎవరికి తెలియనీయక రహస్యంగా ఉంచారు సోమవారం ఉదయం 11 గంటలకు సమావేశానికి హాజరైన కాంగ్రెస్ సభ్యులు ఈ విషయం తెలుసుకొని కంగుతిన్నారు దిలీప్ చైర్మన్ అభ్యర్థిగా పొద్దుటి వరకు తమ శిబిరంలో ఉండి సమయానికి సొంత పార్టీకి వెళ్లడం తో అయోమయానికి గురయ్యారు కాంగ్రెస్ నుండి మరో అభ్యర్థి సిద్ధంగా లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో దిలీప్‌కే తమ మద్దతు ప్రకటించారు బిఆర్ఎస్ అభ్యర్థిగా కాకుండా స్వతంత్ర అభ్యర్థి గానే ములుగు దిలీప్ చైర్మన్‌గా ఎంపికయ్యాడని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. తాము కూడా దిలీప్‌కే మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. భవిష్య త్తులో కాంగ్రెస్ పార్టీ తరపునే దిలీప్ చైర్మన్‌గా పని చేస్తాడని వారు ఆశాబావం వ్యక్తం చేశారు అయితే ములుగు దిలీప్ బిఆర్ఎస్ అభ్యర్థిగానే కొనసాగుతాడని జమ్మికుంట మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేశామని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని మున్సి పల్ చైర్మన్ ములుగు దిలీప్ ప్రకటించడం గమనార్హం.



# క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

## - కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కడారి కుమారస్వామి

**సూర్య గంగాధర**

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కడారి కుమారస్వామి అన్నారు. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. నాగిరెడ్డి పూర్, లక్ష్మీదేవి పల్లి రెండు గ్రామంలు కలిసి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు ఈ టోర్నమెంట్లో లక్ష్మీదేవి పల్లెలోని మహాశక్తి టీం గెలుపొందారు వారికి ట్రోఫీ, 5వేలు నగదు బహుమతిగా అందించారు. రన్నర్‌గా నిలిచిన హార్స్ కింగ్ టీమ్‌కి ట్రోఫీ, 2500 నగదు బహుమతిని కాంగ్రెస్ పార్టీ అందచేశారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రైజ్ మనీ ఇచిన్నట్లు తెలిపారు. యువత ను ప్రోత్సహించి క్రీడలు నిర్వహించినందుకు ప్రజలు అభినందనలు తెలిపారు.





# కరీంనగర్ గడ్డ పై ఎగిరిన కాషాయం జెండా

**సూర్య - మానకొండూర్**



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎన్నిక కావడం పట్ల మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల్ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి, నృత్యాలు చేస్తూ మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి మాట్లాడుతూ నగర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ మాట ఇచ్చినట్టుగానే ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందిస్తామని తెలిపారు. మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నిక కావడం కరీంనగర్ నగర అభివృద్ధికి కొత్త దిశగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా బిజెపి మేయర్ పీఠం దక్కించుకుందాన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, నాయకులు అప్పని తిరుపతి, సంపత్ గౌడ్, లక్ష్మణచారి,బుర్ర శ్రీనివాస్ గౌడ్, సోన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, ఉషాకోయిల రమేష్, ప్రదీప్ యాదవ్,అశ్విన్ తేజ,కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్,వరప్రసాద్,కుమార్, సురేష్, పూసల సాయి,రాజగోపాల్,కొల శ్రీను,ప్రవీణ్, మహేందర్, సాయి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

## - పురవీధుల్లో ఆదిదంపతుల ఊరేగింపు...!

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని వీణవంక, నర్సింగాపూర్ గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ వివాహ వేడుకను భక్తులు కన్నులారా వీక్షించి తరించారు. కళ్యాణ క్రతువు ముగిసిన అనంతరం ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

**- కోలాటాలు.. డీజే హోరు...**

ఈ ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాట ప్రదర్శనలతో అలరించారు. ఆధునిక డీజే సౌండ్ సిస్టమ్ మధ్య శివపార్వతుల నామస్మరణతో గ్రామం మారుమోగింది. గ్రామ ప్రజలు తమ ఇంటి ముంగిటకు వచ్చిన ఉత్సవ మూర్తులకు మంగళ హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు, గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. భక్తి పారవశ్యంతో సాగిన ఈ వేడుకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



# గుడి పేటలో సబ్ రేషన్ షాప్‌ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సర్పంచ్

**సూర్య మల్యాల**



గుడి పేటలో ఉపరేషన్ షాప్ ను సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వర శ్రీనివాస్ గౌడ్ సర్పంచు ఇట్టిరెడ్డి శ్వేతా అంజిరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిపేట గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడం వలన గ్రామ ప్రజలు మల్యాల గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను స్థానిక సర్పంచి శ్వేతా అంజిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జగిత్యాల ఆర్డిఓతో మాట్లాడి ఉపసెంటర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోగలరు ఆదేశించారు.. ఈ మేరకు గుడిపేట ప్రజల ఎదుర్కొన్న సమస్యను పరిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు సర్పంచు ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాన్యుడికే మేయర్ పట్టం

- కొలగాని శ్రీనివాస్ పేరును ఖరారు చేసిన బీజేపీ నాయకత్వం - డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు
- మేయర్ అభ్యర్థి పేరును ప్రతిపాదించిన మాసం గణేశ్, శ్రీలేఖ - డిప్యూటీ మేయర్ అభ్యర్థి పేరును ప్రతిపాదించిన సోమిడి వేణు
- ఏకగ్రీవంగా ఆమోదించిన బీజేపీ కార్పొరేటర్లు - ఏబీవీపీ నుండి మొదలైన కొలగాని ప్రస్థానం
- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర - కార్యకర్త నుండి మేయర్ దాకా కొలగాని ప్రస్తానం
- రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ధన్యవాదాలు తెలిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ "మేయర్" పదవి సామాన్యుడికే దక్కింది. భారతీయ జనతా పార్టీ పక్షాన మేయర్ అభ్యర్థిగా 2వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ పేరును ఖరారు చేసింది. డిప్యూటీ మేయర్‌గా మాజీ మేయర్ సునీల్ రావును ఎంపిక చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఈ మేరకు వారి పేర్లను ఖరారు చేస్తూ లేఖపై సంతకం చేశారు. బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి ఆ లేఖతో కూడిన కవర్ ను తీసుకుని ఈరోజు ఉదయం కరీంనగర్ కు విచ్చేశారు. ఈ నేపథ్యంలో నగరంలోని వి.కన్వెన్షన్ లో బీజేపీ కార్పొరేటర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా బీజేపీ కరీంనగర్ జిల్లా ఇంఛార్జీ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ల సమక్షంలో డాక్టర్ మనోహర్ రెడ్డి హైకమాండ్ ఖరారు చేసిన పేర్లను కార్పొరేటర్లకు తెలియజేస్తూ వారి అభిప్రాయాలు చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ మేయర్ అభ్యర్థిగా కొలగాని శ్రీనివాస్ పేరును ప్రతిపాదించగా, 62వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ బలపర్చారు. అట్లాగే డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా సునీల్ రావు పేరును 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ప్రతిపాదించగా, 51వ డివిజన్ కార్పొరేటర్ భండారి వేణు బలపర్చారు. బీజేపీ సీనియర్ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, వాసాల రమేశ్ సహా బీజేపీ కార్పొరేటర్లందరూ కొలగాని శ్రీనివాస్, సునీల్ రావు పేర్లను మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులుగా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు చప్పట్లతో తమ ఆమోదం తెలిపారు. అక్కడి నుండి నేరుగా ప్రత్యేక బస్సులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు విచ్చేసిన కార్పొరేటర్లంతా ప్రమాణ స్వీకారం చేశారు.

**- వడబోసిన హైకమాండ్**

వాస్తవానికి కరీంనగర్ మేయర్ పదవిపై బీసీ కార్పొరేటర్లంతా ఆశలు పెట్టుకున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకున్న జిల్లా నాయకత్వం బీసీ, జనరల్ స్థానాల్లో గెలుపొందిన బీసీ కార్పొరేటర్ల పేర్లను, వారి బయోడేటాను రాష్ట్ర నాయకత్వానికి పంపింది. ఆ జాబితాలో ఉన్న ఒక్కో కార్పొరేటర్ పేరును, పార్టీకి చేసిన సేవలు, ప్రజల్లో ఉన్న పేరును పరిశీలించింది. చివరకు ఏబీవీపీ నుండి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి కష్టపడి అంచలంచెలుగా ఎదిగిన సామాన్య కార్యకర్త కొలగాని శ్రీనివాస్ పేరును ఖరారు చేసింది.



**- షాక్‌లో కొలగాని...**

వాస్తవానికి మేయర్ అభ్యర్థి పదవి తనను వరిస్తుందని కొలగాని శ్రీనివాస్ అస్సలు ఊహించలేదు. బీజేపీ కార్పొరేటర్ల సమావేశంలో పార్టీ జిల్లా ఇంఛార్జీ గంగిడి మనోహర్ రెడ్డి కొలగానిని మేయర్ అభ్యర్థిగా రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసిందని తెలియజేయడంతో కొలగాని ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. కార్పొరేటర్లంతా వచ్చి కొలగానికి అభినందనలు తెలియజేస్తున్న సమయంలోనూ ఆశ్చర్యం, ఆనందంతోపాటు ఆనందంతో చెమర్చిన కళ్లతో అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సామాన్య కార్యకర్తనైన తనను మేయర్ కు ఎంపిక చేస్తుందని కలలో కూడా ఊహించలేదన్నారు. బీజేపీలో కష్టపడి, విధేయతతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయనే దానికి తానే నిదర్శనం అని చెప్పారు. 37 ఏళ్ల కొలగాని శ్రీనివాస్ 1989 జూన్ కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లిలో జన్మించారు. ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ చేసిన కొలగాని చిన్నప్పటి నుండే ఆర్ఎస్ఎస్ లో శాఖలో చురుకుగా పాల్గొనే వారు. 2013లోనే ప్రాథమిక శిక్షను పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే స్వామి వివేకానంద ఆలోచనలతో ప్రభావితమై ఎన్ఎస్ఎస్, ఎన్ వైపీ, ఏక్తా పరిషత్ సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. విద్యార్థి దశ నుండే రాజకీయాల పట్ల ఆసక్తి ఉండేది. 2005 నుండి 2007 వరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో పనిచేసి విద్యార్థుల సమస్యలపై పోరాడారు. 2007 నుండి 2009 వరకు భారతీయ జనతా యువ మోర్చాలో పనిచేసి యువజన పోరాటాల్లోనూ పాలు పంచుకున్నారు. 2007 నుండి 2009 వరకు ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా పనిచేసి 2010లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ వలంటీర్ అవార్డును అందుకున్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్టు చేరి దేశ సేవకు అంకితం కావాలని భావించిన కొలగాని 2009లో అసోంలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ పీస్ క్యాంప్ కు హాజరయ్యారు. లక్షద్వీప్, బెంగళూరు, యూపీ, రాజస్తాన్, ఉత్తరాఖండ్, హర్యానా, అండమాన్ నికోబార్ లలో నిర్వహించిన అనేక జాతీయ స్థాయి శిబిరాల్లోనూ పాల్గొన్నారు. యువత ఽ పిల్లలతోపాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవారు. ఇప్పటి వరకు 15 సార్లు రక్తదానం చేశారు. 2009 నుండి 2013లో ఏక్తా పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొని ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేశారు. కొలగాని సేవలకు గాను 2005లో భాయిజీ సేవా పురస్కార్ (చీఫ్), 2010లో చీఫ్ ఉత్తమ వలంటీర్, 2021-కరోనా కాలంలో అందించిన సేవలకుగాను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా 'రక్షక్ అవార్డు'లను అందుకున్నారు.


**- ఇక రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే...**

2014 నుండి 2019 వరకు దీప్తి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2020 నుండి 2025 వరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగారు. 2021 లో కరోనా వ్యాక్సిన్ జిల్లా కన్వీనర్ గా, 2023 నుండి 2024 వరకు కరీంనగర్ టౌన్-1 కన్వీనర్ గా, 2024 లో NIFFA రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2025 లో చొప్పదండి మండల సర్పంచ్ ఎన్నికల ఇన్‌చార్జ్ గా పనిచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు.

**- రామచంద్రరావుకు బండి సంజయ్ ధన్యవాదాలు**

కరీంనగర్ మేయర్ అభ్యర్థిగా కొలగాని శ్రీనివాస్ పేరును ఖరారు చేయడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర నాయకత్వం అందించిన సహకారం, లీగల్ సాయం ఎనలేనిదని పేర్కొన్నారు.






## రాయికల్ మున్సిపల్ చైర్మన్‌గా కట్కం రవి

- వైస్ చైర్మన్‌గా తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి
- బిఆర్ఎస్, కాంగ్రెస్ కలయికతో చైర్మన్ పీఠం కైవసం

సూర్య,రాయికల్

రాయికల్ మున్సిపల్ పీఠం ను బి ఆర్ ఎస్ అభ్యర్థి కట్కం రవి కైవసం చేసుకున్నారు.రాయికల్ మున్సిపల్ కార్యాలయం లో నూతన మున్సిపల్ కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.ఈ సందర్బంగా ఎన్నికల అధికారి జడ్పీ సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.ఇట్టి ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థిగా కట్కం రవీందర్ బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు ని,తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి ప్రపోజల్ చేయగా,ఎలిగేటి లతిక బల పరచింది.భాజపా నుంచి కల్లెడ ధర్మపురి నీ కునారపు మానస ప్రతిపాదించగా,తోపారపు ప్రశాంతి బల పరిచారు. ఇద్దరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయగా కాంగ్రెస్,బి ఆర్ ఎస్ సభ్యులతో పాటు స్వతంత్ర అభ్యర్థి తో కలిపి 7గురు మద్దతు ఇవ్వడంతో కట్కం రవీందర్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.అలాగే వైస్ చైర్మన్ అభ్యర్థిగా బిఆర్ఎస్ నుంచి తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా,అదే పార్టీ అభ్యర్థి ఎలిగేటి లతిక ప్రపోజల్ చేయగా,కట్కం రవీందర్ బలపరిచారు.అలాగే బీజేపీ నుండి పుర్రె శ్రీధర్ వైస్ చైర్మన్ గా నామినేషన్ వేయగా,కూనారపు మానస ప్రపోజ్ చేసారు.తోపారపు ప్రశాంతి బలపరిచింది.ఇట్టి ఎన్నికల్లో బిఆర్ఎస్,కాంగ్రెస్ సభ్యుల తోపాటు స్వతంత్ర అభ్యర్థి అందరూ ఏడుగురు మద్దతు తెలపడంతో సౌజన్య శ్రీధర్ రెడ్డి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికలు అభ్యర్థులకు చేతులు ఎత్తి మద్దతు తెలిపే పద్ధతి ధ్వారా ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి గౌతమ్ రెడ్డి తెలిపారు.అనంతరం సభ్యులతో ప్రమాణ స్వేకారం చేయించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గా గెలిచినా అభ్యర్థులు ప్రజలకు అందుబాటు లో ఉండి సేవా చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, మేనేజర్ వెంకటి, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







# సీఎం రేవంత్ రెడ్డి.... మీరు మొదలుపెట్టిన ఆటకు నేను ముగింపునిస్తా


## - బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి సీఎం, మంత్రులు చేసిన కుట్రలన్నీ తెలుసు
## - రేవంత్ రెడ్డి....6 గ్యారంటీల అమలుపై ఇక రిక్వెస్టుల్లేవ్...
## - మీ మెడలు వంచేదాకా పోరాడుతూనే ఉంటాం
## - నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు
## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డి .... మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలు లేవు. అయినా బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ పటాపంచులైనయ్. క్రికెట్ లో ఇండియాపై పాకిస్తాన్ ఘన విజయం సాధించినట్లుగానే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో... మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా... మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. గాశీఘ్రుఝుత్తుఅ కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం... నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం?



కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. 2005లో ఇదే రోజున నేను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైనప్పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించుకున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు, నీతిమంతులు... అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా లక్ష్యం. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నానని అన్నారు.కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పునిచ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా అని అన్నారు.మున్సిపల్ ఎన్నికలకు ముందు వాళ్లు(కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం) ఆట స్టార్ట్ చేశారు. బీజేపీ ఆ ఆటకు ముగింపు ఇవ్వబోతున్నా. ముఖ్యంగా కాంగ్రెస్ కు ఛాలెంజ్ విసురుతున్నా... ఎక్కడికక్కడ 6 గ్యారంటీలను అమలు చేసేదాకా మీ మెడలు వంచుతాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతాం. అందుకు కరీంనగరే వేదిక కాబోతోంది అని అన్నారు.



# గోతిలో పడ్డ 'ప్రజా' ప్రాణం...

## - పట్టించుకోని పాలకులు...!- నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై మృత్యుపాశంలా భారీ గుంత

**సూర్య, వీణవంక:(1)**

"ముందు వెయ్యి కళ్లున్నా... ముందరి గొయ్యి చూడలేరు" అన్నట్లుగా ఉంది జమ్మికుంట - కరీంనగర్ ప్రధాన రహదారి పరిస్థితి. నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే యమపాశంలా తయారైన ఓ భారీ గుంత వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. అధికారుల నిర్లక్ష్యం చూస్తుంటే "రోలు వెళ్లి దూలంతో చెప్పుకున్నట్లు" ఉంది కానీ, పరిష్కారం మాత్రం కానరావడం లేదు.? ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే సరిగ్గా రోడ్డు మధ్యలోనే ఏర్పడిన ఈ గుంత "చాప కింద నీరులా" ప్రమాదాలను కొనితెస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో వెలుతురు సరిగ్గా లేకపోవడంతో ఈ గుంత వాహనదారులకు అస్సలు కనిపించడం లేదు. కొత్తగా ఈ దారిలో వచ్చే వారు గుంతను చూసి ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వాహనాలు అదుపుతప్పి కింద పడిపోతున్నారు. వర్షపు నీరు నిలిచి ఉండటంతో గుంత లోతు అంచనా వేయలేక ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఈ గుంత మరింత పెద్దదై మృత్యు గుహను తలపిస్తోంది. ?



**- చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లేనా...?**

గ్రామ పంచాయతీ ముందే ఇంత పెద్ద గుంత ఉన్నా అధికారులు మొద్దునిద్ర వీడకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. "చేతులు కాలిన దాకా ఆకులు పట్టుకోనట్లే" ఏదైనా పెద్ద ప్రాణ నష్టం జరిగే వరకు అధికారులు స్పందించరా అని ప్రశ్నిస్తున్నారు.

**- స్థానికుల డిమాండ్...**

"తక్షణమే ఈ గుంతను పూడ్చాలని, కనీసం మరమ్మతులు చేసే వరకైనా అక్కడ ప్రమాద సూచిక ఏర్పాటు చేయాలని, ప్రాణాల మీదకు రాకముందే మేల్కొనండి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# బీజేపీ కార్పొరేటర్‌లకు తిమ్మాపూర్‌లో ఘన స్వాగతం

**సూర్య తిమ్మాపూర్**

హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న బీజేపీ కి చెందిన కరీంనగర్ కార్పొరేటర్ లకు తిమ్మాపూర్ బీజేపీ కార్యకర్తలు నుస్తులాపూర్ రోడ్ వద్ద సోమవారం ఘన స్వాగతం పలికారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నేత్రుత్వంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వస్తున్న కార్పొరేటర్ ల వాహనాలపై పూలు జల్లి,అనంతరం టపాసులు పేల్చి బీజేపీ జిందాబాద్, జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ గా బయలుదేరి మేయర్ గా కొలకాని శ్రీనివాస్,డిప్యుటీ మేయర్ గా సునీల్ రావు ల ప్రమాణ స్వీకారనంతరం జరిగిన సంబరాల ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్ జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, బండి సాగర్, ఉప్పులేటి జీవన్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,అందె శేఖర్,దేవేందర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,కోతి రాజు,సాగర్,ఓబీసి ఈసి మెంబర్ కొయ్యడ శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,స్వామి,శివ,కాల్వ శ్రీనివాస్, సునీల్ రెడ్డి,పుట్ట ఓంకార్,బండి అఖిల్, మహేష్, సుగుణాకర్ తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీఎంపీటీసీని చితకబాదిన సర్పంచ్ భర్త

## - గ్రామ పంచాయతీకి ఎందుకు వచ్చావని మాజీ ఎంపీటీసీని చితకబాదిన సర్పంచ్ భర్త
## - సర్పంచ్ భర్త దౌర్జన్యం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోనిమాదాపూర్ లో మాజీ ఏంపీటీసి పై చెయి చేసుకున్న సర్పంచ్ భర్త గ్రామ పంచాయతీ లో అభివృద్ధి కోసం మాట్లాడుతున్నందుకు శ్రీహరి అనే వ్యక్తిని చితకబాదిన సర్పంచ్ భర్త దేవేందర్, కోరుట్ల మండలం మాదాపూర్ లో ఘటన చోటు చేసుకుంది మాదాపూర్ లో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మాట్లాడినందుకు వచ్చిన జంగ శ్రీహరి అనే మాజీ ఎంపీటీసీ ని ఆ గ్రామ సర్పంచ్ భర్త దేవేందర్ చేయిచేసుకున్నాడు,గ్రామంలో మురికి కాలువలు తీయాలని అలాగే అభివృద్ధి చెయ్యాలని గ్రామ సెకరెట్రీ తో మాట్లాడుతుండగా వెనుకనుండి వచ్చిన సర్పంచ్ భర్త దేవేందర్ దౌర్జన్యంగా శ్రీహరిపై చేయిచేసుకున్నాడు చెంప భాగంలో చేయి చేసుకోవటంతోపాటు పిడిగుద్దులు గుద్దాడు దీంతో శ్రీహరికి గాయాలయ్యాయి.ఇదేంటని ప్రశ్నిస్తే సెకరెటరీ వద్దకు రోజు వచ్చి గ్రామానికి సంబందించిన విషయాలడుగుతున్నాడని అందుకే కొట్టానని చెపుతున్నాడు.సెకరెటరీ ఇదే విషయం పై వివరణ కోరగా...తనకు ఆ గొడవకు ఎలాంటి సంభందం లేదని వారు అతన్ని గ్రామపంచాయతీలో గొడవ చేస్తే బయటకు వెళ్లాలని చెప్పానని తెలిపారు.ఒక ప్రజాప్రతినిధిగా ఉండి గ్రామం గురించి మాట్లాడితే దాడి చేస్తారా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇది రాజకీయంగా మనసులో పెట్టుకొని దాడికి పాల్పడినట్టు తెలుస్తుంది.సర్పంచ్ జంగ భూలక్ష్మి అయినప్పటికి ఆ గ్రామ సర్పంచ్ గా అమె భర్త దేవేందర్ అధికారాన్ని చాలాయిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు..ఇదే అంశంపై బాధితుడు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

# సిరిసిల్లలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

## -భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బద్ధం ఎల్లారెడ్డి నగర్‌లో వెలసిన శ్రీ భక్తాంజనేయ స్వామి శివపంచాయతన దేవస్థానంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆది, సోమవారాల్లో శివనామస్మరణ మారుమోగి ంది. హనుమాన్ పరివార్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగదీశ్వరానంద స్వామి వారి మార్గదర్శకత్వంలో ఆలయ ధర్మకర్త మోతిలాల్ నేతృత్వంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించ బడ్డాయి. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం 6గంటల నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులు నిరంతరంగా జలాభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 10 గంటలకు శాస్త్రోక్తంగా 'యాగశాల'ను ప్రారంభించి, వివిధ హోమాలు



నిర్వహించారు. రాత్రి 6 గంటలకు అఖండ దీపారాధనతో ప్రారంభించి, అనంతరం హను మాన్ పరివార్ భక్త బృందం చేసిన భజనలు భక్తులను పరవశింపజేశాయి. రాత్రి 10 గంట లకు జగదీశ్వరానంద స్వామి వారు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించారు. అనంతరం రాత్రి 12 గంటలకు అత్యంత పవిత్రమైన లింగోద్భవ కాల రుద్రాభిషేకము మరియు బిల్వార్చనలు నిర్వహించారు.

**-వైభవంగా శివపార్వతుల కల్యాణం**

సోమవారం ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాహ్నం 12 గంటలకు వృషభ అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన శ్రీ శివపార్వతుల కల్యాణ మహో త్సవం అత్యంత కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కల్యాణం అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించే కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ అర్చకులు అన్నల్ దాస్ మహేందర్, హనుమాన్ పరివార్ సభ్యులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిం చారు. భక్తులు తమ శక్తి మేరకు ధన, ధాన్య రూపంలో సహకరి ంచి దైవానుగ్రహానికి పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మోతిలాల్ కోరారు.

# కాంగ్రెస్ తీరు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

## - మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

**సూర్య వేములవాడ**

కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని వేములవాడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, 9వ వార్డు కౌన్సిలర్ రామతీర్థపు మాధవి-రాజు విమర్శించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు.పట్టణంలోని 28 వార్డుల్లో కనీసం సగం సీట్లు (14) కూడా గెలుచుకోలేని కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ నుండి గెలిచిన నరాల శేఖర్‌ను వైస్ చైర్మన్‌గా చేయడం ప్రజాస్వామ్యాన్ని అప హాస్యం చేయడమేనని మండిపడ్డారు. విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ



చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లలో వైస్ చైర్మన్ పదవికి అర్హులు ఎవరూ లేరా? అని ప్రశ్నించిన ఆమె, సొంత పార్టీ కౌన్సిలర్లను కాంగ్రెస్ అవమానిస్తోం దని ఎద్దేవా చేశారు.రోజురోజుకూ ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నామనే భయంతోనే కాంగ్రెస్ ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. గత ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్ అభ్యర్థులు కేవలం 10 నుండి 20 ఓట్ల స్వల్ప తేడాతోనే ఓడిపో యారని గుర్తు చేశారు. రెండేళ్లు గడుస్తున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన పనులను కూడా పూర్తి చేయలేక పోతోందని ధ్వజమెత్తారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని రామతీర్థపు మాధవి హెచ్చరించారు.

# పౌష్టికాహారంతోనే చిన్నారులు ఆరోగ్య వంతం

## - తాళ్ళాల్ల పల్లే సర్పంచ్ కనకరాజు

**సూర్య, ఇల్లంతకుంట**

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని అందిస్తే నే ఆరోగ్య వంతంగా ఎదుగుదల వుంటారని తాళ్ళాల్ల పల్లే సర్ప ంచ్ మీసాల కనకరాజు పేర్కొన్నారు.సోమవారం



మండలం లోని తాళ్ళాళ్లపల్లెలో అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు నియమాకం జరిగింది. చైర్మన్ గా సర్పంచ్ మీసాల కనకరాజు, కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ స్వప్న, సభ్యులుగా ఆరోగ్య వైద్య ఏఎన్ఎం జయ,ఆశ కార్యకర్తలు మీసాల మమత,గన్యరపు అశ్విని,ఇరుమాళ్ళ శ్రీలత, తోడేటి నగరరాణి,కోలా శ్రీనివాస్ రెడ్డ్,గురల రాజయ్య, బొడ్డు అశ్విని, అనాలదాస్ పద్మ, మీసాల లీల గావున్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల మ్యాంగో మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా మోయిన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల మ్యాంగో మార్కెట్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ గా మొహమ్మద్ మోయిన్ ఎన్నికయ్యారు. జగిత్యాలలో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా నజీర్ అహ్మద్, సయ్యద్ సుఫీ,జనరల్ సెక్రటరీ ఎండీ



మక్బూల్, కోశాధికారి సయ్యద్ అఖీల్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రహీం, సలహాదారు అసద్ అలీ, మొహమ్మద్ రషద్ అహ్మద్, ఎండి బాసిత్, సయ్యద్ ఆరిఫ్ లు ఎన్నియ్యారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల ఊరేగింపు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో శివ పార్వతుల ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వైభవంగా శివపార్వతుల కళ్యాణం జరిగిన విషయం విదితమే కాగా సోమవారం ప్రారంభమైన శివపార్వతుల ఊరేగింపు వేడుకలో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ప్రత్యేకంగా అలంకరించిన శివపార్వతుల దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శివనామస్మరణల మధ్య ఊరేగింపు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఊరేగింపు సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు.శివపార్వతుల ప్రతిమలను,పుష్పాలతో అందంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ కమిటీ చైర్మన్ అరిగెల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి కార్యక్రమాలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. గ్రామ సర్పంచ్ బెద్దల ప్రవీణ్ గ్రామ పెద్దలు, యువత,మహిళలు సమానంగా పాల్గొని ఆధ్యాత్మిక ఐక్యతను చాటిచెప్పారు. భక్తుల హర్షధ్వానాల మధ్య ఊరేగింపు ముందుకు సాగింది.డీజే చప్పుళ్ళ మధ్య భక్తుల కోలాట నృత్యంతో స్వామివారిని ఘనంగా హనుమాన్ ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చేశారు.భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.అనంతరం హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు ప్రజలకు, అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గాలిపల్లి విద్యార్థినిలు ఎంపిక

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ, తరగతి చదువుతున్న ఎంద్ర సం జన, పిల్లి అక్షిత లు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మేకల పావని, ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు సోమవారం



ఎంద్ర సంజన    పిల్లి అక్షిత

ప్రకటనలో తెలిపారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 నుండి 19 వరకు వేములవాడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి యూత్ వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఎంపికైన విద్యార్థులను స్థానిక సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్,ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుధగోని శ్రీనివాస్ గౌడ్, పిల్లి వేణు, వార్డు సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

# నేడు కేసీఆర్ జన్మదిన వేడుకకు తరలిరావాలి

## - మండల బిఆర్ఏస్ అధ్యక్షులు. పల్లే నర్సింహారెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట.**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకకు ఇల్లంతకుంట భారీగా ప్రజాప్రతినిధులు,బి ఆర్ ఏస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తరలిరావాలని మండల బిఆర్ఏస్ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. మంగళవారం బస్టాండ్ ఆవరణలో జన్మదిన వేడుక కేక్ కటింగ్ కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

# మహిళా సమాక్య భవన నిర్మాణానికి భూమి పూజ

## - భూమి పూజ చేస్తున్న సర్పంచ్ బండ సుకన్య, పాలకవర్గం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో సోమవారం మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బండ సుకన్య పాలక వర్గంతో కలిసి భూమి పూజ చేశారు. మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి ఉపాధి హామీ ద్వారా రూ. 10 లక్షల నిధులు మంజూరు అయ్యాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సివంది దేవేందర్ వార్డు సభ్యులు చెరిపెల్లి సరస్వతి వీరబోయిన రమేష్ అనంత భారతి దోమకొండ కృష్ణ కాంత్ చెరిపల్లి సాగర్ మారబోయిన లావణ్య దోమకొండ దివ్య జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య సీసీ బాబు వివో అధ్యక్షురాలు సుజాత సిఏ భారతి పలువురు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో సినీ హీరో అర్జున్ సందడి

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాలలోని శ్రీనివాస థియేటర్ లో ప్రముఖ సినీ హీరో అర్జున్, అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ నటించిన సీతా పయనం చిత్రం ప్రదర్శిశీపబడు తున్న సందర్భంగా మ్యాట్నీ షో టైంలో థియేటర్ ను సందర్శించి ప్రేక్షకు లతో సినిమాను వీక్షించారు. నేను నా కుమార్తె నటించిన సీతా పయనం అందరూ చూసి ఆదరించాలని కోరారు. థియేటర్ లో హీరో అర్జున్ తో ఫోటోలు దిగేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. థియేటర్ లో హీరో అర్జున్ తో కాసేపు సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ జీవన్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గంగాధర్ అర్జున్ ను ఘనంగా సన్మానించారు.



# బల్దియాపై కాంగ్రెస్ జెండా...

## - అడుగడుగున ఉత్కంఠ... - మద్దతు తెలిపిన బీజేపీ కౌన్సిలర్
## - చైర్మన్‌గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్‌గా ఓంకారి నవీన్
## - షాక్‌లో బీజేపీ కౌన్సిలర్లు...





**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. స్పష్టమైన మెజారిటీ లేని పరిస్థితుల్లో చివరి నిమిషం సమీకరణాలు ఫలితాన్ని నిర్ణయించాయి. బీజేపీ కౌన్సిలర్ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ రెండు కీలక పదవులను కైవసం చేసుకుంది. చైర్మన్‌గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్‌గా ఓంకారి నవీన్‌ల ఎన్నిక జరిగింది.

**- అడుగడుగున ఉత్కంఠ..**

ఉదయం 11 గంటలకు మున్సిపల్ సమావేశ మందిరంలో నూతన కౌన్సిల్ సభ్యులకు ప్రమాణ స్వీకారం,అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. సమయానికి ముందే బీజేపీ కౌన్సిలర్ లు చేరుకున్న ఒక బీజేపీ మహిళా కౌన్సిలర్, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కౌన్సిలర్ లు హాజరు కాలేదు..కాంగ్రెస్ కౌన్సిలర్ లు సమయం దాటిన 15 నిమిషాలకు ఇండిపెండెంట్ అభ్యర్థులతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఇటు ఒక బీజేపీ కౌన్సిలర్, అటు బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు కార్యాలయానికి చేరుకోక పోవడంతో అసలు ఎన్నిక జరుగుతుందా లేదా అని ఉత్కంఠ మొదలైంది. అరగంట తర్వాత బీజేపీ మహిళా కౌన్సిలర్ కౌన్సిల్ హాల్ కు చేరుకున్నప్పటికీ బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు రాకపోవడంతో మరింత ఉత్కంఠ మొదలైంది. కాంగ్రెస్, ఇండిపెండెంట్ లతో కలిసి 10 మంది సభ్యులు, బీజేపీ 10 మందితో హాజరు కాగా అధికారులు కౌన్సిలర్ లతో ప్రమాణ స్వీకారం చేయించిచారు సమయం గడిచిపోతున్న బిఆర్ఎస్ సభ్యులు హాజరు కాకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడుతుందని అందరూ ఊహించారు. ఇంతటి ఉత్కంఠ మధ్య కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన 6 గురు కౌన్సిలర్ లతో మున్సిపల్ కార్యాలయానికి సమావేశం ప్రారంభమైన గంటన్నర తర్వాత చేరుకున్నాడు. కౌన్సిలర్ లతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం అదికారులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రారంభించారు.



**- బిజెపి కౌన్సిలర్ మద్దతు...**

**- ఎగిరిన కాంగ్రెస్ జెండా...**

మున్సిపల్ సమావేశ మందిరంలో నూతన కౌన్సిలర్‌లతో ప్రమాణ స్వీకార అనంతరం అదికారులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రారంభించగా. చైర్మన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మైలారపు లింబాద్రి, బీజేపీ ధర్మపురి స్వరూప, బిఆర్ఎస్ పూదరి జ్యోతి లు నామినేషన్ దాఖలు చేశారు.దీంతో ఎన్నిక ప్రారంభం కాగా బిఆర్ఎస్ కు ఎమ్మెల్యే తో పాటు ఏడుగురు ఉండగా. కాంగ్రెస్ స్వతంత్రులు కలుపుకొని 10 మంది, బీజేపీకి 10 మంది కౌన్సిలర్‌లు ఉండగా ఉత్కంఠ మొదలైంది. ఎవరిని అనుకుంటున్నారు అని చేతులు ఎత్తి మద్దతు తెలపాలని అధికారులు చెప్పడంతో కాంగ్రెస్ అభ్యర్థి మైలారపు లింబాద్రి కి కాంగ్రెస్ మద్దతు దారులతో పాటు బీజేపీ కౌన్సిలర్ చెట్లపెల్లి మీనా సుఖేందర్ గౌడ్ చేతులెత్తి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ కు 11 మందితో బలం చేకూరింది. దీంతో 17 వ వార్డు కౌన్సిలర్ మైలారపు లింబాద్రి చైర్మన్‌గా ఎన్నిక కాగా, 1వ వార్డు కౌన్సిలర్ ఓంకారి నవీన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యాడు. సంఖ్యాబలం పరంగా ఉత్కంఠ నెలకొన్న ఒక్క ఓటు కీలకంగా మారింది. ఈ క్రమంలో బీజేపీ కౌన్సిలర్ చెట్లపెల్లి మీన సుఖేందర్ గౌడ్ ఇచ్చిన మద్దతు నిర్ణాయకంగా నిలిచినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి..

**- షాక్‌లో బీజేపీ..**

ఇలా ఒక్కసారిగా ఊహించని పరిమాణం ఏర్పడడంతో బీజేపీ వర్గాలు షాక్‌కు గురయ్యాయి. గత మూడు రోజులుగా తమతో క్యాంప్ లో ఉన్న తోటి కౌన్సిలర్ ఇలా కాంగ్రెస్ కు మద్దతు తెలపడంపై ఆశ్చర్యానికి గురయ్యారు. ఏది ఏమైనా ఎన్నికల ముందు వరకూ స్పష్టత లేకపోయినా చివరికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా మెజారిటీ సాధించడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడ్డాయి.

# అధిష్టానం నిర్ణయం మేరకే ధర్మపురి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక

## - ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే విజయోత్సవాలు
## - పోటీ పడ్డ ఇద్దరు నాకు కావలసిన వారే - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకే ధర్మపురి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం ధర్మపురి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి ప్రజలు తనపై విశ్వాసంతో 15 వార్డుల్లో 15 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని అన్నారు. 2009 నుండి గెలిచినా, ఓడిన నియోజక వర్గంలోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అయ్యానని మంత్రి అన్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ పదవి కోసం సంగనబట్ల సంతోషి దినేష్, వేముల నాగలక్ష్మి రాజేష్ లు పోటీ పడగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజ



నిర్ణయంతో వేముల నాగలక్ష్మిని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా, ఇందారపు రామన్నను వైస్ చైర్మన్ గా ఎంపిక చేసినట్లు మంత్రి వివరించారు. మొదటి రెండు సంవత్సరాలు ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా నాగలక్ష్మి తర్వాతి మూడు సంవత్సరాలు సంగనభట్ల సంతోషి చైర్మన్ గా కొనసాగుతారని మంత్రి వివరించారు. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం పోటీ పడిన సంగనభట్ల సంతోషి దినేష్ కు త్వరలోనే రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చి వారి గౌరవాన్ని కాపాడతానని మంత్రి హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్మన్ పదవి కోసం పోటీ పడిన ఇద్దరు తనకు కావలసిన వారేనని మంత్రి వివరించారు. కష్ట కాలంలో పార్టీకి, తనకు వ్యక్తిగతంగా వారు చేసిన సేవలు మరువలేనివని మంత్రి అన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా పట్టణంలో ఎలాంటి విజయోత్సవాలు నిర్వహించమని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 60 రోజుల్లో నెరవేర్చిన అనంతరం విజయోత్సవాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కొత్తగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు వారి వారి వార్డులో ఓటర్లను కలిసి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి సూచించారు. వీరి వెంట నూతన మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడి సంఘటనలో కేసు నమోదు..

**సూర్య మెట్‌పల్లి**

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఇంటిపై దాడి చేసి పర్నిచర్ ధ్వంసం చేసిన బీజేపీ కార్యకర్తలు బొడ్ల రమేష్, బొడ్ల గౌతం, సుంకేటి విజయ్, రణధీర్ లతో పాటు మరికొందరు అనుచరులపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు కుమారుడు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్..

## - వైస్ చైర్మన్ గా ముంతాజ్ అహ్మద్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన పరోక్ష ఎన్నికలో చైర్మన్ గా 23వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మొలుగు దిలీప్ వైస్ చైర్మన్ 19వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ ముంతాజ్ అలీ మహమ్మద్ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు అధికారులు నిర్దేశించిన సమయానికి కాంగ్రెస్ నుండి 10 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ నుండి 12 మంది కౌన్సిలర్లు ముగ్గురు స్వతంత్రులు సమావేశానికి హాజరయ్యారు ఎన్నికల అధికారి ఆర్డీవో రమేష్ బాబు వీరితో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 12:30కు చైర్మన్ ఎన్నిక ప్రారంభించారు చైర్మన్‌గా స్వతంత్ర కౌన్సిలర్ మొలుగు దిలీప్‌ను బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రతిపాదించగా వైస్ చైర్మన్ గా బి ఆర్ఎస్ కౌన్సిలర్ ముంతాజ్ అలీ అహ్మద్‌లను స్వతంత్ర సభ్యులు ప్రతిపాదించారు కాగా కాంగ్రెస్ సభ్యులు కూడా వారికే మద్దతు తెలపడంతో వారిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డిఓ రమేష్ బాబు ప్రకటించారు అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. నలుగురు బిజెపి కౌన్సిలర్ల తో పాటు ఫార్వర్డ్ బ్లాక్ కౌన్సిలర్ సమయానికి రాకపోవడంతో వారి ప్రమాణస్వీకారం సోమవారం జరగలేదు

## కౌన్సిలర్‌గా ఎన్నికైన మొదటి సారి మున్సిపల్ చైర్మన్...

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన మొలుగు దిలీప్ మొదటి సారి కౌన్సిలర్‌గా గెలవడం గమనార్హం. 15 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్న దిలీప్ గతంలో రెండు సార్లు ఏ పార్టీలో కాకుండా స్వతంత్రంగానే తన సోదరీమణులు వినీల ప్రణీతలను వార్డు సభ్యురాలిగా కౌన్సిలర్‌లుగా గెలిపించి జమ్మికుంట పట్టణ రాజకీయాలలో తనకంటూ ఓ ముద్ర వేసుకున్నాడు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎస్సీ జనరల్ కేటాయించడంతో ఈ అవకాశాన్ని వాడుకుని అదే సామాజిక వర్గానికి చెందిన దిలీప్ ఎలాగైనా చైర్మన్ పదవి చేపట్టాలని ఆశించాడు బిఆర్ఎస్ లో కొనసాగుతున్న దిలీప్ టికెట్ల కేటాయింపు లో రాజకీయ విభేదాల వల్ల పార్టీ నుండి బయటికి వచ్చాడు తిరిగి ఈ ఎన్నికల్లో కూడా తాను 23 వార్డు నుండి తన సోదరీ ప్రణీత 24 వ వార్డు నుండి స్వతంత్రం గానే పోటీ చేసి గెలుపొందారు ఫలితాల నుండి చైర్మన్ ఎంపిక వరకు అనేక మలుపులు తిరిగినా చివరికి దిలీప్ తాను కోరుకున్న విధంగానే చైర్మన్ పీఠాన్ని అధిరోహించాడు.

## సూర్య కథనానికి స్పందన

**సూర్య తిమ్మాపూర్**

**సూర్య ఎఫెక్ట్**


సూర్య
బోర్లు బాగు చేయించరూ..?
- పట్టించుకునే నాథుడే కరువు - మహాత్మా నగర్‌లో నీటి ఇబ్బందులు



తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల సమస్యపై సూర్య దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్ వాటిని బాగు చేయించి పునరుద్ధరించారు.దీనితో గ్రామ ప్రజలు సర్పంచ్‌కు, పాలక వర్గానికి, సూర్య దిన పత్రికకు కృతజ్ఞత తెలిపారు.

## ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపిన చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా నియామకం అయిన సమీండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జిల్లా పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య లని మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో కలిసి తన ఎన్నికకు సహకరించిన సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- సర్పంచ్ కప్పల ప్రవీణ్**

**సూర్య - ఎలిగేడు**



క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సర్పంచ్ కప్పల ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం ఎలిగేడు గ్రామంలో 'జీ' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి సర్పంచ్‌లు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారించాలని, గ్రామీణ స్థాయిలో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. పోటీల్లో ప్రథమ విజేతగా నిలిచిన ముప్పిరి తోట జట్టుకు కప్‌తో పాటు రూ.10,000 నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన లాలపల్లి జట్టుకు రూ.7,000, తృతీయ స్థానంలో నిలిచిన ఎలిగేడు జట్టుకు రూ.5,000 నగదు బహుమతులు ప్రదానం చేశారు. విజేత జట్లకు అతిథులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 'జీ' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ ముంజంపల్లి రమేష్, మాజీ సర్పంచులు రాజనర్సు కొండాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కోర్‌కంటి వెంకటేశ్వరరావు, టోర్నమెంట్ ఆర్గనైజర్ బాసంపల్లి వినోద్, సీనియర్ క్రీడాకారులు చింతకుంట మనోహర్ రావు, జహంగీర్, తిరుపతి, మారుతి, సంపత్, సత్యం, రాజేశం, సతీస్ తదితరులు పాల్గొన్నారు

## శాతవాహన సెమిస్టర్ ఫలితాలలో సత్తా చాటిన రామకృష్ణ విద్యార్థులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన 1,3 & 5 సెమిస్టర్ ఫలితాలలో స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించినారు. బీ .ఎస్సీ మాత్స్ విభాగంలో శ్రీగద్దె శృతి 9.52 జీపిఏ, బుక్యా రమ్య 9.28, బి గౌతమీప్రియ 9.28, ఎర్ర ఐశ్వర్య 9.02, బీఎస్సీ లైఫ్ సైన్సు విభాగంలో బత్తుల శరం 9.22, కొంత మైత్రి 9.18, ఉరుబానిస్ 9.01,బీ.కామ్ విభాగంలో అయిత సాయి చంద్ర 9.04 బీబీఏ విభాగంలో షేక్ నోమన్ 9. 0 సాధించినారు. మీరే కాకుండా దాదాపు 100 మంది విద్యార్థులు 8 జీపీఏ కు పైగా సాధించి ప్రతిభ కనబరిచినారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల రెస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ అధ్యాపక బృందం , సిబ్బంది అభినందించారు.

## ఆలయంలో గోడలకు అధికార పార్టీ రంగులు మార్చాలి

**- బిఆర్ స్ మండల అధ్యక్షుడు తేలు రాజు**

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లా లోనే ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ దుబ్బారాజేశ్వర స్వామి ఆలయంలో గోడలకు అధికార పార్టీ రంగులను వెంటనే మార్చాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు డిమాండ్ చేశారు. ఆలయ గోడలకు కాంగ్రెస్ అధికార పార్టీ రంగులు వేయడం హిందూ సంఘాల మనోభావాన్ని దెబ్బతిసాయనీ అన్నారు. ఆలయ గోపురానికి కాంగ్రెస్ జెండా రంగు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారిని వివరణ కోరి జాతర అనంతరం రంగులు మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వలు ఆలయ రంగులు మారుస్తే ప్రజల గుండెల్లో ఉందరునీ,ఆలయలకు నిదులోచ్చి అభివృద్ధి చేయాలనీ అన్నారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయనీకీ సుమారు కోటి రూపాయల అభివృద్ధి నిదులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అలాగే ఆలయానికి జిల్లా కేంద్రం నుండి వచ్చే రహదారికి కొనాపూర్ బ్రిడ్జి నిర్మాణాన్ని సుమారు 6 కోట్లు బడ్జెట్ కేటాయించారని,కానీ ఈ ప్రభుత్వం దాన్ని మధ్యలో వదిలేసింది అని గుర్తు చేసారు. అభివృద్ధి చేస్తే కెసిఆర్ లాగా ప్రజల గుండెల్లో ఉంటారనీ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ కిరణ్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు

**- శుభాకాంక్షలు అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

**సూర్య మంథని**



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడి యా జిల్లా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ జన్మది నోత్సవ వేడుకలను మంథని లో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కిరణ్ గౌడ్ తో టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కేక్ కట్ చేపించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి, సోషల్ మీడియా వేదికగా కిరణ్ గౌడ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కిరణ్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి పోస్టర్ ను స్థానిక శివాజీ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20 శుక్రవారం రోజున సాయంత్రం 4:30 గంటలకు శ్రీ గుండు ఆంజనేయస్వామి దేవాలయం మంచినీళ్ల బావి నుండి కటికే వాడ టవర్ సర్కిల్ తహసీల్ చౌరస్తా వరకు శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. హిందూ బంధువులు పార్టీలకతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్ సిరికొండ శ్రీనివాస్ అన్కర్ సుధాకర్ కిషోర్ సింగ్ గోగికార్ మహేందర్ భారత్ కోయల్కర్ సుమన్ గణేష్ లింగేశ్వర్ గంగేశ్వర్ నరేష్ మల్లేశం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య కొడిమ్యాల**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని కరీంనగర్ పట్టణానికి చెందిన సన్ రైజ్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాత్రివేళ రోడ్డుపై పశువులు

**- ఆందోళనలో వాహనదారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలని ప్రధాన రహదారిలో పశువులు ఆర్&బి రోడ్డుపై బైఠాయిస్తున్నాయి. స్థానికంగా పన్నూరు, రత్నాపూర్,కల్వ చర్ల తదితర గ్రామాలకు చెందిన బర్రెలు, ఆవులు రాత్రివేళ ఆర్ఁడబి రోడ్డుపైకి చేరుకొని, రోడ్డు మధ్యలో కూర్చుంటున్నాయి. తారు రోడ్డు నల్లగా ఉండడం, బర్రెలు నల్లగా ఉండడంతో దగ్గరకు వచ్చేవరకు చీకటిలో వాహనదారులకు పశువులు కనబడక పోవడం తో ప్రమాదాల పాలవుతున్నారు.

## వార్డు సభ్యులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గౌరవ జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండలంలోని మొత్తం 216 మంది వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ షెడ్యూల్ రూపొందించబడింది. మొదటి విడతగా ఫిబ్రవరి 17 నుండి 21 వరకు 110 మంది వార్డు సభ్యులకు శిక్షణ నిర్వహించనుండగా, రెండో విడతగా ఫిబ్రవరి 23 నుండి 27 వరకు మిగతా 106 మంది సభ్యులకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుంది. శిక్షణలో గ్రామ పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. హాజరుకావడానికి ఆధార్ కార్డు మరియు ఆధార్‌కు లింక్ చేసిన మొబైల్ నంబర్ వెంట తీసుకురావాలని సూచించారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**-ఎం.పీ.ఓ మోతే సమ్మి రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

వేసవి కాలం ప్రారంభమవుతుంది, గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎం.పీ.ఓ మోతే సమ్మిరెడ్డి అన్నారు. రామగిరి ఎం.పీ.ఓ గా విధులలో చేరిన ఆయన సోమవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. పంచాయతీ సెక్రెటరీ లు, సర్పంచుల సహకారంతో పారిశుద్ధ్యం పనులలో లోపం లేకుండా చూడాలని కోరారు. గ్రామపంచాయతీలలో తీర్మానాలు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సెక్రటరీలు విధులకు సరిగ్గా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ముత్తారంలో యాదవ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో సోమవారం యాదవ సంఘం, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ ముత్తారం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, మండల యువత అధ్యక్షులు చెల్కల యుగేందర్ యాదవ్ హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాదవ సంఘం ఐక్యతను పటిష్టం చేయడం, సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ స్థాయి వరకు విస్తరించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, ఉపాధి రంగాల్లో యాదవ యువతకు అండగా ఉంటూ, వారి పురోగతికి ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మారేడుగొండ రాజన్న, ప్రధాన కార్యదర్శి సింగనవేన సదయ్యతో పాటు నాయకులు బక్కతట్ల కుమార్, నూనేటి కృష్ణ, తాత పొచమళ్ళు, రవికుమార్, మారేడుగొండ సమ్మయ్య, బి.కుమార్, తిరుపతి, పెద్ద రాజమల్లు, మొగిలి కిరణ్, రాజశేఖర్, దేవేందర్ తదితరులున్నారు.

## 24 గంటలు అందుబాటులో ఉండాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత**

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజన్న ఆలయంలో విడతల వారిగా 24 అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ సుజాత అన్నారు. సోమవారం జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య శిబిరంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే 108 వాహనాన్ని సైతం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆమె వెంట మండల వైద్యాధికారి డాక్టర్ రాధారెడ్డి,డిపిఓ రవీందర్, డీపీఎచ్ఎన్ జ్యోతి, కుద్దుస్, కిషోర్,సంపూర్ణ,సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ ఫలితాలపై... గులాబీలో అంతర్మధనం

## - టికెట్ల కేటాయింపు లో లోపమా.?

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ దారుణమైన ఫలితాలు పొందడంతో పార్టీ కార్యకర్తల్లో అంతర్మధనం మొదలైంది. హుజురాబాద్ మేజర్ గ్రామపంచాయతీ గా, మున్సిపాలిటీగా మారిన తర్వాత రెండు పర్యాయాలు మున్సిపల్ పీఠంపై గులాబీ జెండానే ఎగిరింది. గత పాలకవర్గంలో 24 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి కేవలం సింగిల్ డిజిట్ లోనే అభ్యర్థులు విజయం సాధించడం పట్ల పార్టీ నాయకులు తీవ్ర నైరాశ్యానికి లోనయ్యారు. ఎన్నికల ముందు బి. ఆర్ ఎస్అభ్యర్థులు భారీగా విజయం సాధిస్తారని సర్వేలు చెబుతుండడంతో అందరూ సంతోష పడ్డారు. బిఆర్ఎస్ లో చాలామంది కౌన్సిలర్లు ఇప్పటికే మూడుసార్లు విజయం సాధించి నాలుగోసారి గెలుపు కోసం పోటీ పడ్డారు. వీటన్నిటిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు డోఖా ఉండదని, చైర్మన్ పీఠం పై గులాబీ జెండా ఎగురుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం కొన్ని వార్డుల్లో వారికి అభ్యర్థులు దొరకనీ సందర్భం ఉండడంతో మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండాకు ఎదురు ఉండదని అందరూ భావించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం సర్వే నివేదికల అనుగుణంగానే టికెట్లు ఇస్తున్నానని ప్రకటించారు. ఎవరు టికెట్ అడి




గినా సర్వే రిపోర్ట్ ప్రకారమే ఇవ్వడం జరుగుతుందని సర్వే రిపోర్టు సరిగా లేకపోతే టిక్కెట్టు ఇవ్వనని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బి ఆర్ ఎస్ టిక్కెట్ ఆశించిన వారికి ఖరాకండిగా చెప్పారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు 12 నుండి 16 సీట్లకు పైగా వస్తాయని అందరూ భావించారు చైర్మన్ పీఠంపై సులభంగా మూడవసారి కూర్చోవచ్చని అందరూ ఆశించారు. కానీ ఎన్నికల ఫలితాలు మాత్రం బిఆర్ఎస్కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది . హేమహేమీలుగా పేరుగాంచిన కౌన్సిలర్లు ఓడిపోవడం, కొంత మంది టికెట్లు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి వెళ్లడం అక్కడ వారు గెలవడం జరిగాయి. ఎస్సీ మహిళకు చైర్మన్ పీఠం కేటాయించడం వల్ల చైర్మన్ రేస్ లో ఉన్న మొలుగురు సృజనకుమారి, మారేపల్లి సుశీల లు పరాజయం పాలయ్యారు. కేవలం ఎనిమిది మంది మాత్రమే విజయం సాధించారు. బిజెపి నుండి ఐదుగురు గెలిచారు. ఒక ఒక ఇండిపెండెంట్ ను కలుపుకొని చక్రం తిప్పాలి అనుకున్న గులాబీ నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. ఆశించిన దానికన్నా ఘోరంగా ఫలితాలు ఉండడంతో కార్యకర్తలు పూర్తిగా నిరాశకు గురయ్యారు. టికెట్లు ఇవ్వడం లో లోపం జరిగిందా ..? లేక అతిగా ఊహించుకున్నారా...? అన్న చర్చ కార్యకర్తలు జరుగుతుంది. ఎన్నికల సమయంలో కొంత మంది కార్యకర్తలను నాయకులను, కుల సంఘ నాయకులను ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం వల్లనే వారికి టికెట్లు ఇవ్వకపోవడం వల్లనే ఈ నష్టం జరిగిందని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఎదుటి పార్టీ వారి అభ్యర్థుల పై ఉన్న సానుభూతిని అంచనా వేయలేకపోవడం వల్ల పలు సీట్లు కోల్పోవడం జరిగింది. సర్వే చేసిన సమయంలో పలువురుపై వ్యతిరేకత ప్రజల్లో ఉందన్న విషయం స్పష్టం కాలేదా...? గమనించలేదా..? వ్యతిరేకతను పూరించడానికి సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఫలితాలు దారుణంగా వచ్చాయని కార్యకర్తలు అంటున్నారు. బి ఆర్ ఎస్ కు కంచుకోటగా ఉన్న హుజురాబాద్ లో ఇలాంటి ఫలితాలు రావడం పట్ల పార్టీ అభిమానులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కార్యకర్తలతో చర్చించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, ఓడిపోయిన అభ్యర్థులను పిలుచుకొని సముదాయించాలని,రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో మరింత జాగ్రత్తగా ఉంటే తిరిగి గులాబీ జెండా హుజురాబాద్ లో ఎగరడం ఖాయమని వారు భావిస్తున్నారు.

## నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత పిడుగు రాజు టీమ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా ముగిసింది.విజేత గా పిడుగు రాజు టీమ్ నిలిచింది. రన్నర్ గా పెగడపల్లి రాకేష్ టీమ్ నిలిచింది. క్రీడాకారుల అద్భుత ప్రదర్శన, ప్రేక్షకుల కేరింతల మధ్య ఈ టోర్నమెంట్ ఎంతో ఉల్లాసంగా జరిగాయి. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య స్పాన్సర్‌గా వ్యవహరించి, క్రీడలను ప్రోత్సహించిన అయిలవేని మల్లేష్ కి టీం సభ్యులం దరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్‌ను క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహించిన రాజు, రాకేష్,శ్రీధర్, విష్ణులను అభినందించారు.

## బాధిత కుటుంబాలకు "కొండూరు" పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలో పలువురు బాధిత కుటుంబాలను సోమవారం న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శించారు. మండల కేంద్రనికి చెందిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు అబ్దుల్ రహీం తల్లి షఫీయా బేగం, సముద్రా లింగాపూర్ గ్రామానికి చెందిన బూమయ్య తల్లి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీం దర్ రావు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట నాయకులు కమ్మరి రాజారాం, దేవేందర్ రామాంజనేయ రమేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గౌడ సంఘానికి భూమి దానం చేసిన జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తన తల్లి గారైన తాళ్లపల్లి జనానమ్మ (లేట్) వారి స్వంత భూమి 180 చదరపు గజాల భూమిని గతంలోశ్రీనివాస్ గౌడ్ సర్పంచిగా పనిచేసినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం కొలిమికుంట గౌడ సంఘం కుల సభ్యులకు దానం ఇచ్చారు... ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు తాళ్లపల్లి వెంకటయ్య తో కలిసి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు...

## వామ్మో....! లారీ లో ఇంత లోడా...?

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణం నుండి గ్రానైట్ రాళ్లను తీసుకొని భారీ లోడుతో లారీ వెళ్తుంది. నిబంధనలకు విరుద్ధంగా భారీ గ్రానైట్ రాళ్ళను తీసుకొని వెళుతున్న లారీని ఎక్కడ పోలీసులు అడ్డగించలేదు. ఇంత భారీ లోడుతో లారీలు వెళితే రోడ్ల పరిస్థితి ఏమిటని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ రాళ్ళను తరలించకుండా లారీలను అడ్డుకొని రోడ్లను కాపాడాలని కోరుతున్నారు.

## యూరియా కొరత పై రైతులు ఆందోళన చెందవద్దు

**- వ్యవసాయ శాఖ అధికారి వెంకట్**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని వ్యవసాయ శాఖ అధికారి జి. వెంకట్ స్పష్టం చేశారు. శంకరపట్నం మండలంలోని మొలంగూర్, తాడికల్, కొత్తగట్టు, ముత్తారం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో సుమారు 1,800 యూరియా బస్తాలు నిల్వలో ఉన్నాయని తెలిపారు. అవసరమైతే ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి అదనపు సరఫరా పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రెండు రోజుల్లో మండలానికి 100 టన్నుల యూరియా దిగుమతి కానుందని వెల్లడించారు. మొబైల్ లింక్ లేని రైతులకు ఇబ్బందులు లేకుండా గ్రామాల్లో ఏఈవో లు క్షేత్రస్థాయిలోనే ఉండి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసి యూరియా అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు అవసరం మేరకు యూరియాను వినియోగించి వరి పంటలకు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. క్లస్టర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవోలు) నూతన విభాగ ఫోన్ నంబర్లు విడుదల చేసినట్లు తెలిపారు. మెట్‌పల్లి క్లస్టర్ జి. తిరుపతి (9247549679), కేశవపట్నం క్లస్టర్ కె. స్రవంతి (9247549680), కాచాపూర్ క్లస్టర్ పి. రాజ్ కుమార్ (9247549681), తాడికల్ క్లస్టర్ ఆర్. లక్ష్మీ ప్రసూన (9247549682), కన్నాపూర్ క్లస్టర్ ఎస్. సునంద (9247549683), మొలంగూర్ క్లస్టర్ టి. కీర్తన (9247549684) లను సంప్రదించాలని రైతులకు సూచించారు.

## ఘనంగా మహాన్నదాన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సింగాపూర్ శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నందు యాదవ సంఘం ఆధ్వర్యంలో మహాన్నధాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ పత్తికొండ రెడ్డి, వీణవంక ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్, సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్, గ్రామ సర్పంచ్ జడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్‌పూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు, కమాన్‌పూర్ మండల బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,నూతన సర్పంచులు ,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళ, యువజన, బీసీ,ఎస్సీ,మైనారిటీ విభాగాల మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ పిలుపునిచ్చారు.

## నాచుపల్లిలో జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**సూర్య కొడిమ్యాల**




మండలం లోని నాచుపల్లి గ్రామంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్–1 వారం రోజులపాటు ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించింది. గ్రామ అభివృద్ధి, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.శిబిరంలో భాగంగా కళాశాల బృందం గ్రామంలో పర్యటించి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ఈ సందర్భంగా కళాశాల ఉప ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి రోజూ ఒక ముఖ్య అంశంపై గ్రామస్తులకు చైతన్యం కల్పించనున్నట్లు తెలిపారు.మొదటి రోజు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం, ప్రశ్నించే తత్వం అవసరం, డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత, ఆన్‌లైన్ మోసాల నివారణ వంటి అంశాలపై వివరించారు. డిజిటల్ వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ మమత, వార్డు సభ్యులు, కళాశాల విద్యార్థులు, గ్రామస్తులు భరత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపల్ చైర్మన్‌గా వడ్లూరి సరిత

**- వైస్ చైర్మన్‌గా పెరుమాండ్ల మానస**

**సూర్య చొప్పదండి**

సాధారణ పురపాలికల ఎన్నికలు, 2026లో భాగంగా పురపాలక సంఘం చొప్పదండి యందు నిర్వహించబడిన 14 వార్డుల లో గెలుపొందిన, వార్డు కౌన్సిల్ సభ్యుల యొక్క ప్రమాణస్వీకారం , చైర్ పర్సన్ మరియు వైస్ చైర్పర్సన్ల ఎన్నిక నిమిత్తం పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలయందు మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్ ఆధ్వర్యములో ప్రత్యేక, ప్రిసైడింగ్ అధికారి వి. జగదీశ్వర్ సమక్షములో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేశారు.. ఇట్టి సమావేశములో ఉదయం 11.00 గంటలకు 14మంది వార్డు కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకారము అక్షర క్రమములో నిర్వహించారు.. అనంతరం మధ్యాహ్నం 12.30 ని.లకు నిర్వహించిన చైర్ పర్సన్,, వైస్ చైర్పర్సన్ ఎన్నికలలో భాగంగా చైర్ పర్సన్ ఎన్నిక నిమిత్తం 1వ వార్డు సభ్యురాలైన, వడ్లూరి సరిత,, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిమిత్తం 14వ వార్డు సభ్యురాలైన, పెరుమాండ్ల మానస అభ్యర్థిత్వం ను ఖరారు చేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి విప్ జారీ చేయగా, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కొరకు 8వ వార్డు సభ్యుడు రాజన్నల రాజు అభ్యర్థిగా నిలిచినారు. చైర్ పర్సన్ ఎన్నిక





నిర్వహించగా ఒక్కరు మాత్రమే బరిలో ఉన్నందున భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందిన 10 మంది సభ్యులు, ఒకరు భారత రాష్ట్ర సమితి సభ్యురాలు, మరియు ఎక్అఫిషియో సభ్యులు గారైన డా॥ శ్రీ మేడిపల్లి సత్యం చేతులు ఎత్తే పద్ధతిలో మద్దతు ప్రకటించగా 1వ వార్డు సభ్యురాలైన సరిత, చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు.. వైస్ చైర్పర్సన్ ఎన్నిక నిమిత్తం నిర్వహించిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ కు చెందిన చెందిన 10 మంది సభ్యులు, ఒకరు భారత రాష్ట్ర సమితి సభ్యురాలు మరియు ఎఫిషియో సభ్యులు డా. మేడిపల్లి సత్యం , చేతులు ఎత్తే పద్ధతిలో మద్దతు ప్రకటించగా 14వ వార్డు సభ్యురాలైన పెరుమాండ్ల మానస వైస్ చైర్పర్సన్ ఎన్నికయ్యారు. ఇట్టి సమావేశంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్ ఎ.ఇ...డి.నరేష్, టిపిఓ యం.తిరుపతమ్మ, సీనియర్ అకౌంటెంట్ యం. నరేందర్, డిప్యూటీ యంఆర్ఎ మన్విత్సింగ్, యంపిఓ రాజగోపాల్ రెడ్డి, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఇట్టి కార్యక్రమము నకు చొప్పదండి సి.ఐ. ప్రదీపుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యములో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు.

## కార్పొరేషన్ మేయర్ ఎన్నిక పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య కరీంనగర్**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నగర బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ చౌక్లో టపాసులు పేల్చి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ అభ్యర్థులు జాడిబాల్ రెడ్డి కొండపల్లి సతీష్ నాయకులు సంకిటి శ్రీనివాస్ రెడ్డి నరహరి లక్ష్మారెడ్డి ఫీచర్ల విష్ణు ప్రసాద్ రావు పొన్నాల రాము పోతు జగదీష్ నరేష్ వినీత్ లక్ష్మీరాజం నరేందర్ బండ రాకేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఎడ్లబండ్ల పోటీలు

**సూర్య వెల్లటూర్**



వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ కట్ట రాజరాజేశ్వరస్వామి ఆలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు ఎంతగానో అలరించాయి. ఈ పోటీలను స్థానిక సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి ప్రారంభించారు.కాగా ఈ పోటీలో వెనుమట్ల గ్రామానికి చెందిన నేరేళ్ల నరేష్ గౌడ్ ప్రథమ స్థానంలో నిలువుగా,ద్వితీయ స్థానంలో తిరుమలపూర్ గ్రామానికి చెందిన షేక్ బష్మియా,తృతీయ స్థానంలో స్థానంలో శిర్రపల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల మారుతీ నిలిచారు.ప్రథమ బహుమతి పావుతులం బంగారం, ద్వితీయ బహుమతి పది తులాల వెండి,తృతీయ బహుమతి ఎనిమిది తులాల వెండిని ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి, ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ అల్లం జగదీష్ అందజేశారు.బహుమతుల స్పాన్సర్స్ లక్సెట్టిపేట కు చెందిన పొట్లంచెర్ల దేవన్స్ పావుతులం బంగారం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన లవంగాపు శివకుమార్, శ్రీకాంత్10 తులలా వెండి,అదే గ్రామానికి చెందిన రస్మిక-శశికుమార్ 8తులాల వెండిని బహుమతుల కు స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లికట్ట రాజరాజేశ్వరస్వామి ని దర్శించున్న పలువురు ప్రముఖులి...శ్రీ స్వయంభూ కట్ట రాజరాజేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పలువురు ప్రముఖులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ గోళ్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తటిపర్తి శైలేందర్ రెడ్డి,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి వారికి తీర్థప్రసాదాలు అందజేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లం జగదీష్,ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్, స్తంభపల్లి ఉప సర్పంచ్ యాగాండ్ల గంగయ్య, బందెల ఉదయ్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు పాల్గోన్నారు.

## మామిడిపల్లిలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ మహాదేవ శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నులపండుగగా వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ మండపాన్ని మామిడి తోరణాలు,రంగు రంగు పూలతో అద్భుతంగా అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణం లో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి దంపతులు సమర్పించిన పట్టువస్త్రాలను అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్‌లు ఉత్సవమూర్తులకు అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, మేళాతాళాలు, వేదమంత్రోచ్చరణల మధ్య స్వామివారి ఎదుర్కోలు ఘట్టాన్ని నిర్వహించి, ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి తీసుకువెళ్లారు.వేదపండితుల సాక్షిగా శాస్త్రోక్తంగా కల్యాణ తంతు నిర్వహించి, భక్తుల శివనామస్మరణ మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యధారణ చేశారు. ఈ వేడుకను గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కనులారా వీక్షించారు. భక్తులు సమర్పించిన కానుకలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.అనంతరం ఆలయ కమిటీ, శాశ్వత అన్నదాత కమిటీ సంయుక్తంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాశ్వత దాతలను శాలువాలతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, శాశ్వత అన్నదాత ఆలయ కమిటీ తీపిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి , అర్చకులు బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు పన్నాల విజయ, కొక్కుల భారత, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వేముల నాగలక్ష్మి

**- వైస్ చైర్మన్‌గా ఇందారపు రామన్న**

**- ప్రమాణ స్వీకారం చేసిన 15 మంది కౌన్సిలర్ సభ్యులు**

**సూర్య ధర్మపురి**





ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ గా ఇందారపు రామన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ పదవి కోసం సంగనబట్ల సంతోషి దినేష్, వేముల నాగలక్ష్మి రాజేష్ లు పోటీ పడగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజ నిర్ణయంతో వేముల నాగలక్ష్మిని ధర్మపురి మున్సిపల్ చైర్మన్‌గా, ఇందారపు రామన్నను వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంత్రి వివరించారు. మొదటి రెండు సంవత్సరాలు ధర్మపురి మున్సిపల్ చైర్మన్‌గా నాగలక్ష్మి తర్వాతి మూడు సంవత్సరాలు సంగనభట్ల సంతోషి చైర్మన్ గా కొనసాగుతారని మంత్రి వివరించారు చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు 13 మంది కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్, సంగనభట్ల సంతోషి, ఇందారపు రామయ్య, కొమురెల్లి పవన్, వేముల నాగలక్ష్మి ముడుసుల ప్రశాంత్, వంకుదోత్ విజయ్ బాబు, జంజిరికాని సువర్ణ, వీరవేణి నాగలక్ష్మి, సంగి ఆనంద్, జక్కు పద్మ, చుక్క సంధ్య, చిపిరిశెట్టి రాజేష్, వేముల రమాదేవి, ఒజ్జెల లక్ష్మణ్ లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.



## మున్సిపల్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

**సూర్య మంథని**



మంథని పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీపాద రావు విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత హంగులతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని నమ్మకంతో ప్రజలు మంథని మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం జరిగిందనీ అన్నారు. ఈ విజయానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, ప్రతి కార్యకర్తకు మరియు మంథని మున్సిపల్ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రజా సంక్షేమమే పరమావధిగా నూతన పాలకవర్గం పనిచేయాలి

## - నూతన పాలకవర్గంలో నిఖార్సయిన ప్రజా సేవకులు - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలన, అభివృద్ధి పనుల వేగవంతం పై నూతన పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి నిర్ణయం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం రామగుండం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మందిరంలో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ విధేయత , సీనియారిటీ , అనుభవం ప్రాతిపదికన మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు అభ్యర్థుల ను అధిష్టానం ఎంపిక చేయడం జరిగిందని, నిఖార్సయిన ప్రజా సేవకులు దొరికారని అన్నారు. నూతన



పాలకవర్గం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రామగుండం నగరాన్ని వైద్య, విద్య, వ్యాపార, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. అధికారులు, సిబ్బందితో ప్రేమగా వ్యవహరిస్తూ పనులు పూర్తి చేసుకోవాలని నూతన సభ్యులకు సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువచ్చే విధంగా పనిచేయాలని, నగరంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నగరాభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ప్రతి డివిజన్‌లో నెలవారీ సమీక్షలు నిర్వహించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. పార్టీ భేదాలు పక్కనబెట్టి రామగుండం అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని, ప్రజా సంక్షేమమే మన పరమావధి ప్రతి ఒక్కరు తమ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని చెప్పారు. నూతన పాలకవర్గం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆకాంక్షించారు.

# పారమిత హెరిటేజ్ స్కూల్‌లో జాతీయ ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ స్కూల్‌లో జాతీయ ఆవిష్కరణ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో విద్యాశాఖ (భారత ప్రభుత్వం) మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (SIC) ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ స్థాపన యొక్క ప్రధాన లక్ష్యం విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, డిజైన్ థింకింగ్, ఆవిష్కరణ, ఐడియేషన్, వ్యాపార దృక్పథాన్ని పెంపొందించడం. స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్ లలిత్ మోహన్ సాహు మాట్లాడుతూ, విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు, ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ తయారీ, కొటేషన్ రచన, క్విజ్ పోటీలు, ప్రోటోటైప్ తయారీ వంటి అనేక పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వాస్తవ జీవన సమస్యలకు కొత్త పరిష్కారాలను



కనుగొనే దిశగా సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ శ్రీ హనుమంత రావు అభినందించి సత్కరించారు. ఈ ప్రత్యేక దినోత్సవం ద్వారా శాస్త్రవేత్తల సాధనలను గౌరవించడం, నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలు, వృత్తి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సమాజంలో స్థిరమైన అభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, సృజనాత్మకత అవసరమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. గత దశాబ్దంగా పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థుల్లో ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. పారమిత విద్యార్థులు తమ ఆవిష్కరణలతో జాతీయ, అంతర్జాతీయ సైన్స్ ప్రదర్శనల్లో పాల్గొని పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారు. అమెరికా, జపాన్ దేశాల్లో కూడా తమ ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశాన్ని పొందారు. అలాగే IRIS, RBVP, INSPIRE, ISIF, NCSC, CSIR, SPARK, JIGNYASA, VIVO Ignite, CNBC Skill Titan, Wipro Earthiaల వంటి సైన్స్ ఫెయిర్లలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ హనుమంత రావు, స్కూల్ ఇన్నోవేషన్ కన్వీనర్ లలిత్ మోహన్ సాహు, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, భవాని, నికిత, సుష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పాఠశాల తీసుకున్న ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు.

## కరీంనగర్ కార్పొరేషన్ బిజెపి కైవసం

- సంబరాలు

**సూర్య ఇల్లంతకుంట**

కరీంనగర్ కార్పొరేషన్ బిజెపి పార్టీ కైవసం చేసుకోవడం పట్ల ఇల్లంతకుంట మండల బిజెపిపార్టీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అధికార బలము, డబ్బు బలము దాటుకొని కరీంనగర్ మేయర్ పదవి బిజెపి కైవసం చేసుకుందన్నారు.ఎన్నికల్లో అధికార పార్టీ ప్రజలకు ఎన్నో ప్రలోభాలకు గురిచేసినప్పటికీ, బిజెపికి ప్రజల ఆదరణ పెరిగిందని రుజువు అయిందన్నారు.పార్టీ కార్యకర్తలు నాయకులు యుద్ధ రీతిలో ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాబోయే పరిషత్ ఎన్నికలలో బిజెపి గెలుపు ధ్యేయంగా పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, మాజీ అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, సీనియర్ నాయకులు మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీష్,సర్పంచ్ గూడెల్లి భాస్కర్, వార్డు సభ్యులు నాయిని శ్రీనివాస్, దూది సుధీర్, భూమల్ల ప్రశాంత్, భూత్ అధ్యక్షులు తుమ్మలపెల్లి కమలాకర్, పిల్లి గోపాల్, బొల్లం రాంసాగర్ నాయకులు పిసికాసి అనిల్, కూనబోయిన పరశురాములు, శేఖర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## సంగమేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా...

**సూర్య బోయినిపల్లి**



విలాసాగర్‌లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల భాగంగా రెండవ రోజు సంగమేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శనానికి వచ్చిన ప్రముఖులను సర్పంచ్ ఏనుగుల కనకయ్య శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. మంగళవారం చివరి రోజు పూర్ణాహుతితో వేడుకలు ముగుస్తాయనీ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య తెలిపారు.వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## హరిత సేనలో భాగంగా మొక్కలు నాటారు

**సూర్య బోయినపల్లి**

సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన బుర్ర సోము శోభా, ఏనుగుల లక్ష్మణ్ వాణి.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో తమ పెళ్లిరోజు పురస్కరించుకొని మొక్కలు నాటారు.

# అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

- ధర్మారంలో విషాదం
- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామాబాద్ జిల్లాలో పొలంలో పడి ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసులు,బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మల్లెబోయిన మహేష్(34) స్థానికంగా మత్స్య కార్మికుడిగా చేపలు పట్టుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మహేష్ ఆదివారం ఉదయం కోనరావుపేటలోని అక్క సుతారి భాగ్యలక్ష్మి ఇంటికి వెళ్లి వస్తానని తన భార్య లావణ్యకు చెప్పి వెళ్ళాడు. అక్కడి నుండి తిరిగి 3:30 గంటలకు ధర్మారం బయలుదేరాడు. కానీ మహేష్ రాత్రి అయిన ఇంటికి రాకపోయేసరికి ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానంతో కుటుంబ సభ్యులకు , స్నేహితులకు తెలుపడంతో వారు మహేష్ కోసం గాలించగా నిజామాబాద్ శివారులోని ఎల్లమ్మ ఆలయ సమీపంలో బైక్ ఒడ్డు పక్కన పడగా,మహేష్ పొలంలో బోర్ల పడి చనిపోయి ఉన్నాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చూడగా విగత జీవిగా ఉన్నాడు.మహేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబసభ్యుల రోదనలు, డాడీ లే డాడీ అంటూ తన ఇద్దరు చిన్నారుల రోదనలను చూసిన పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతునికి భార్య లావణ్య కుమారుడు శ్రీ చరణ్ కూతురు శాన్విత లు ఉన్నారు.మహేష్ డెడ్ బాడీని గల్ఫ్ లో ఉన్న తన అన్న వచ్చేవరకు ఫ్రీజర్ లో ఉంచారు. మృతుని అన్న రాగానే మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ,ఉప సర్పంచ్ శ్రీనివాస్ గ్రామస్తులు కోరారు.

## శంకరపట్నంలో బిజెపి సంబరాలు

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను బిజెపి కైవసం చేసుకోవడంతో శంకరపట్నంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి మాటాడుతూ... గతంలో తెలంగాణ ఉద్యమం కరీంనగర్ నుంచే ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా విస్తరించినట్లే బిజెపి జైత్రయాత్ర కూడా ఇక్కడి నుంచే ప్రారంభమై త్వరలో రాష్ట్రం అంతటా విస్తరిస్తుందని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలు చేసినప్పటికి ధర్మమే గెలిచిందని పేర్కొన్నారు. సామాన్య కార్యకర్తలను ప్రధానమంత్రి స్థాయి నుంచి మేయర్ పదవుల వరకూ ఎదిగే అవకాశాలు కల్పించిన ఘనత బిజెపికే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లేష్, కొయ్యడ అశోక్, రజిత, ఉప సర్పంచులు జంగ జైపాల్, గుర్రం శ్రీనివాస్, రేణుక, నాయకులు దాసరపు నరేందర్, జగ్గారెడ్డి, జానపట్ల రాజిరెడ్డి, ఎలుకపెల్లి సంపత్, కనకం సాగర్, బొడిగె నరేష్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, గొల్లపల్లి వెంకటేష్, బోద తిరుపతి రెడ్డి, బొజ్జ సాయి ప్రకాశ్, శ్రీనాథ్, తోట అరవింద్, మెడిశెట్టి రాజేష్, పవన్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, బొజ్జ కుమార్, రవి, వెంకన్న, శ్రీకాంత్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న సినీ హీరో అర్జున్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం సినీ హీరో అర్జున్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సినీ హీరో అర్జున్ మాట్లాడుతూ అంజన్న ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. సినీ హీరో అర్జున్‌తో సెల్ఫీలు దిగినం దుకు భారీ సంఖ్యలో అభిమానులు ఎగబడ్డారు.

# దేశం కోసం ధర్మం కోసం బిజెపి అమ్ముడుపోయింది..

**సూర్య మెట్‌పల్లి:-**



నిత్యం దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నామని దేశ ప్రజల భద్రతే తమకు ముఖ్యమని చెబుతూ ఓట్ల కోసం ఇతర పార్టీలను తిడుతూ. ఇప్పుడు కాంగ్రెస్ కు అమ్ముడు పోయి ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ వద్ద తాకట్టు పెట్టిందని కేవలం ఆరుగురు సభ్యులు మాత్రమే ఉన్న కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి చేపట్టడం బాధాకరమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లి మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీలు కలిసి చైర్మన్ పదవి కోసం ఒక్కటవడం ఊహించని పరిణామమని విమర్శించారు. ప్రతిరోజూ మైనార్టీ సోదరులను విమర్శించే బీజేపీ నాయకులు, అవసరం వచ్చినప్పుడు మద్దతు ఇస్తే వైస్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. బీజేపీ నాయకులు బండి సంజయ్ కుమార్, ధర్మపురి అరవింద్ మైనార్టీలకు టికెట్లు ఇవ్వడం కూడా అవసర రాజకీయాల కోసమేనని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎప్పుడూ అభివృద్ధి గురించి మాట్లాడవని, కులం, మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తాయని అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి ఆలోచించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.

## "మున్సిపల్ "పాలకవర్గాన్ని సన్మానించిన "సత్య ప్రసన్న రెడ్డి"

**- పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన సత్యప్రసన్నారెడ్డి**

**సూర్య రామడుగు**



చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గాకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి సరిత శ్రీనువాస్ వైస్ చైర్ పర్సన్ గా పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ లను సోమవారం చొప్పదండి పట్టణంలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం సమక్షంలో గోపాల్ రావుపేట్ మాజీ సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాంరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చొప్పదండిలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి కొలువు దీరిన మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## శివాలయంలో శివ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు..

**సూర్య బోయినపల్లి..**



మండల కేంద్రంలోని శివాల యంలో శివ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శివాలయంలో సర్పంచ్ నల్లమోహన దంపతులతో పాటు వార్డు సభ్యులు ఉత్సవ విగ్రహాలకి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుల మధ్య పుస్తమట్టలను తీసుకు వచ్చి ఉత్సాహం విగ్రహాలను సర్వం సుందరంగా అలంకరించి కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ స్తులు మహిళలు పెద్ద సంఖ్యల హాజరై కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదలను స్వీకరించారు.కళ్యాణ కార్యక్రమం లో ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తో పాటు వార్డు సభ్యులు,గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు

## చొప్పదండి మున్సిపల్ చైర్మన్గా మంగళపల్లి ఆడపడుచు

**సూర్యచొప్పదండి**

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన జంగాపల్లి మల్లమ్మ-మల్లయ్య దంపతుల కూతురు అయినా సరితకు గత కొన్ని సంవత్సరాల క్రితం చొప్పదండికి చెందిన వడ్డూరి శ్రీనివాస్ తో వివాహం జరిగింది, చొప్పదండి మున్సిపల్ ఎస్సీ రిజర్వ్ కావడంతో ఎమ్మెస్ బీఈడీ చదివిన వడ్లూరి సరిత ఎన్నికల బరిలో దిగి మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించారు.. ఈ సందర్భంగా మంగళపల్లి ఆడపడుచు అయిన సరితను స్థానిక సర్పంచ్ పెద్దెల్లి శారద- సురేష్,, ఉప సర్పంచ్ వెలమ ఏవన్ రెడ్డి,, వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు,, మంగళపల్లి గ్రామ ప్రజలు ఆమెను అభినందించారు

## మేయర్ ఎన్నిక అనంతరం తీవ్ర భావోద్వేగానికి గురైన మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని:**




రామగుండం నగర మేయర్ గా మహంకాళి స్వామి ఎన్నిక అనంతరం తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను పట్టుకుని బోరున ఏడ్చిన ఘటన అందరినీ కదిలించింది. మేయర్ ఎన్నిక ప్రక్రియ పూర్తైన వెంటనే సభా మందిరంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహంకాళి స్వామి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వద్దకు వెళ్లి ఆయన పాదాలకు నమస్కారం చేసి.. ఆలింగనం చేసుకుని కాసేపు కన్నీళ్లు పెట్టుకున్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నగర అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. ఈ దృశ్యాన్ని చూసిన కార్పొరేటర్ల, అధికారుల కళ్లు చెమ్మగిల్లాయి. తన రాజకీయ జీవితంలో ఇది మరపురాని క్షణమని, నా పై విశ్వాసం ఉంచి మేయర్ పదవికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ఆయన కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటానని మహంకాళి స్వామి భావోద్వేగంగా అన్నారు.

## బోయినపల్లి ఎస్ పి ఎం గా శ్రీహరి ..

**సూర్య బోయినపల్లి..**

మండల ఉపతపాల కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ గా శ్రీహరి



నియమితులయ్యారు. ఈ క్రమంలో బోయిన్పల్లి ఎస్ ఓ పరిధిలోని బీపీఎంలు శ్రీహరిని సన్మానించారు కార్యక్రమంలో బిపిఎంలు ఎగుర్ల రాజు, శ్రీకాంత్, తిరుపతి, తడక రాజు చిందం శశి సిబ్బంది నీరజ్, నాగభూషణం తదితరులున్నారు.

## అభివృద్ధి బిజెపితో సాధ్యం..

**- నిర్మల రెడ్డి...**

**సూర్య, హుజురాబాద్.**

గ్రామాలు మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ బిఆర్ఎస్ లతో జరగదని బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు నిర్మలా రెడ్డి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణ ప్రజలు బిజెపి పట్ల విశ్వాసంతో ఐదుగురిని గెలిపించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కానీ హుజురాబాద్ పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకో లేదన్నారు. హుజురాబాద్ అభివృద్ధి, ప్రజల సమస్యల పట్ల ఆ పార్టీలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. ఆ రెండు పార్టీలు హుజురాబాద్ పట్ల అవలంబించిన విధానాలకు బీజేపీ పూర్తి వ్యతిరేకమన్నారు. ప్రజా వ్యతిరేక పార్టీలకు బిజెపి మద్దతు ఉండదని , ప్రజల శ్రేయస్సు , అభివృద్ధి కోసమే బిజెపి ఆలోచన చేస్తుందన్నారు. త్వరలోనే బిజెపి కౌన్సిలర్లు పదవీ ప్రమాణం చేస్తారని అన్నారు

## సింగరేణి సీడఎండీని కలిసిన అధికారుల సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్ సింగరేణి భవన్ లో సీ&ఎండీ డాక్టర్ బుద్ధా ప్రకాష్ జ్యోతిని సోమవారం సింగరేణి అధికారుల సంఘం సెంట్రల్ కమిటీ ప్రసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ట్రెజరర్ ఇ.నరేష్ లు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనను సన్మానించారు. అధికారుల సమస్యల పై,ముఖ్యంగా, ఇటీవల కోల్ ఇండియాలో లో జరిగిన పే అప్ గ్రేడేషన్, 2022-23,2023-24 సంవత్సరాల పీఆర్పీ వెంటనే చెల్లించాలని,అలాగే కోల్ ఇండియాలో అమలు చేస్తున్న,ఇతర వసతులు, ఉచిత విద్యుత్తు ఐఐటి, ఐఐఎం ఫీజు రియింబర్స్మెంట్ వర్తింప జేయాలనీ కోరడం జరిగింది.అలాగే డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రూను కలిసి అధికారుల పెండింగ్ సమస్యలపైన,వెంటనే స్ట్రక్చర్డ్ సమావేశం ఏర్పాటుచేయాలని విన్నవించడం జరిగింది.త్వరలో నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అంగన్ వాడీ కేంద్రంను యధావిధి స్థానంలో కొనసాగించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం కిష్టంపల్లె గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న అంగన్వాడి-5 కేంద్రంను ప్రస్తుత స్థానంలోనే కొనసాగించాలని ఎంపీడీఓకు, గ్రామ సర్పంచ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ లోని కిష్టంపల్లె, పిల్లి పల్లె గ్రామాల ప్రజలమైన మేము తమరికి మనవి చేయునది ఏమనగా కిష్టంపల్లె లో ఉన్నటువంటి అంగన్ వాడి కేంద్రం-5 ను కమాన్ పూర్ కు మార్చడం వలన మాయొక్క పిల్లలను బడికి పంపుటకై అంగన్ వాడి కేంద్రం దూరంగా ఉండటంవల్ల మేము బడికి పంపలేకపోతు న్నాము. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాలు, గుడ్లు వంటి పోషక పదార్థాలు తీసుకోవడానికి దూరంగా ఉన్న ఇట్టి సెంటర్ కి రావడానికి, పోవడానికి చాల ఇబ్బందులు పడుతున్నారు.కావున మాయందు దయతలచి 35 మంది వున్న ఇట్టి అంగన్ వాడి కేంద్రం-5 ను తిరిగి యథాస్థానం అనగా కిష్టంపల్లె గ్రామం లోనే కొనసాగించలని కోరడం జరిగింది.

## జమ్మికుంట మున్సిపాలిటీలో 11 మంది దళిత రత్నాలే..

**- 6గురు రిజర్వేషన్ 5 గురు జనరల్ స్థానాలలో గెలుపు**

**సూర్య జమ్మికుంట 04**




జమ్మికుంట మున్సిపాలిటీకి ఈ నెల 11న జరిగే ఎన్నికలలో మొత్తం 30 మంది వార్డు సభ్యులలో 11 మంది దళిత సామాజిక వర్గానికి చెందినవారు గెలుపొందడం గమనార్హం ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల సహకారంతో ఆరుగురు జనరల్ వార్డుల్లో ఐదుగురు విజయం సాధించారు ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించిన 4 వార్డ్ నుండి యాట్ల సునీత 8 వార్డ్ నుండి కొలుగురి సురేష్ 10 వార్డు నుండి దూరపాటి చందన 16 వార్డ్ నుండి కొలుగూరి సురంజన్ 17 వార్డు నుండి బత్తుల లక్ష్మయ్య 24 వ వార్డు నుండి ములుగు ప్రణీత లు గెలుపొందారు అదేవిధంగా జనరల్ స్థానాల నుండి 14 వ వార్డు లో మైస శిరీష 15వ వార్డు లో పాతకాల మౌనిక 22వ వార్డు లో మంద రాధా 23 వార్డు లో ములుగు దిలీప్ 27 వార్డు లో శీలం శ్రీనివాస్ గెలుపొందారు దీంతో మొత్తం 11 మంది సభ్యులతో మూడింట ఒక వంతుతో దళిత బిడ్డలే జమ్మికుంట మున్సిపాలిటీని ప్రభావితం చేయనున్నారు